http://www.agnidharanews.com
# అగ్నిధార
నిజాల నిప్పు కణిక
బుధవారం 26 ఫిబ్రవరి 2025
ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్
పేజీలు : 5 వెల : 5/-
Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



### గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయింది

- తూర్పు, ఈశాన్య ప్రాంతాలు దేశం భవిష్యతులో కొత్త ప్రయాణానికి శ్రీకారం
- ఇక 2018లో అడ్వాంటేజ్ అసోం సదస్సు నిర్వహించారు
- దేశ పురోగతికి అసోం రాష్ట్ర సహకారం క్రమక్రమంగా పెరుగుతోంది
- అసోం బిజినెస్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

# ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్

- తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం
- హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని
- "రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది.



హైదరాబాద్

ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను - మిగతా3లో



# ఆ విషయం నిరూపించాలి..

- రేవంత్‌కు కిషన్‌రెడ్డి మాస్ సవాల్
- అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హెూరెత్తించారు..
- ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడి ప్రతిష్ట దెబ్బతీస్తున్నారు.
- అధికారంలోకి రాకముందు చాలా అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసిన రేవంత్..
- అధికారంలోకి వచ్చాక సీబీఐ డిమాండ్ అనే మాటే ఎత్తడం లేదు

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడి ప్రతిష్ట దెబ్బతీస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాకముందు చాలా అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక సీబీఐ డిమాండ్ అనే మాటే ఎత్తడం లేదన్నారు. అధికారంలోకి రాగానే ఆయన వైఖరి మారిందన్నారు కిషన్ రెడ్డి. అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హెూరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. 'బీజేపీ నేతలు, బీజేపీ రాష్ట్ర - మిగతా3లో



### 2 రోజుల్లోనే రూ. 30 కోట్ల పెట్టుబడులు

- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రశంసలు
- ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాల్లో ఒకటిగా లెక్కించారు.
- ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందింది
- గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయి
- రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుంది

## ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు
- తాజా ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం వల్ల ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం
- ఇంతకు ముందు సుంకిశాల, పెద్దవాగు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదు,
- తాజా ప్రమాదాలపై న్యాయ కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మేము మా పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యుడిషీయల్ కమిషన్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒకవైపు సహాయక చర్యలను మరింత వేగవంతంగా కొనసాగిస్తూనే జరిగిన ప్రమాదంపైన అందుకు బాధ్యులైన వారిపైన విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో వరుసగా - మిగతా3లో



### ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా ఫస్ట్!

యాక్సెస్ నౌ నివేదికలో వెల్లడి

సైనిక దేశాల్లో మయన్మార్ టాప్



## అరగంటలో 350 కిలోమీటర్ల జర్నీ!


- హైపర్‌లూప్ అనేది అత్యంత అధునాతనమైన రవాణా వ్యవస్థ
- గంటకు వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం ఈ రవాణా వ్యవస్థ లక్ష్యం
- సుదూర గమ్యాలను నిమిషాల వ్యవధిలో చేరుకునేలా చేయడమే దీని ఉద్దేశం.
- ఐఐటీ మద్రాస్ ఆలోచనతో భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది.



### నయవంచన ఎక్కువ కాలం సాగదు

- పళనిస్వామిపై పన్నీర్ సెల్వం ఫైర్
- రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారు
- ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారు
- ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుంది

## మార్చి ఒకటి నుంచే రేషన్ కార్డులు జారీ



గుడ్ న్యూస్ చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్..

ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం

హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు.

# పాక్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి

- 'ఇండియా గెలవాలంటే బీజేపీకి ఓటు వేయండి..
- పాకిస్తాన్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి'
- "బీఆర్ఎస్ కులగణనకు అనుకూలం
- బీఆర్ఎస్ 51 శాతం బీసీ జనాభా, కాంగ్రెస్ చేస్తే 46 శాతం లెక్క..
- ఎవరిది తప్పు.. ఎవరిది ఒప్పు..?.



కరీంనగర్

'ఇండియా గెలవాలంటే బీజేపీకి ఓటు వేయండి.. పాకిస్తాన్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి' అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ గెలిచి నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలు తీర్చుతున్నాం. అల్ఫోర్స్ వార్షికోత్సవ సభలాగా నిన్నటి సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ ఉంది" అంటూ ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్ కులగణనకు అనుకూలం. బీఆర్ఎస్ 51 శాతం బీసీ జనాభా, కాంగ్రెస్ చేస్తే 46 శాతం లెక్క.. ఎవరిది తప్పు.. ఎవరిది ఒప్పు..?. 12 శాతం ముస్లిం జనాభాకు, 10 శాతం రిజర్వేషన్ ఇస్తే.. 80 శాతం లాభం వారికే జరుగుతుంది. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్, కారు రేస్ కేసుల్లో సీబీఐ విచారణ ఎందుకు కోరట్లేదు. సీబీఐ విచారణ కోరండి, మేము అరెస్టు చేస్తాం. ప్రభాకర్ రావు పారిపోయేందుకు సహకరించింది - మిగతా3లో

# ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా ఫస్ట్!

ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా వరుసగా ఆరో ఏడాది టాప్‌లో నిలిచింది. ఎక్కువసార్లు ఇంటర్నెట్ సేవలు నిలిపివేసిన ప్రజాస్వామ్య దేశాల్లో మనమే ముందున్నాం. డిజిటల్ హక్కుల సంస్థ యాక్సెస్ నౌ తాజా నివేదిక ప్రకారం.. గతేడాది అంటే 2024లో వేర్వేరు కారణాలతో మనదేశంలో 84 సార్లు ఇంటర్నెట్ ఆపేశారు. అయితే 2023తో పోల్చుకుంటే భారత్‌లో ఇంటర్నెట్ షట్‌డౌన్లు బాగా తగ్గాయి. 2023లో 116 సార్లు ఇంటర్నెట్ ఆపేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాలు ఉన్న 54 దేశాల్లో గతేడాది 296 పర్యాయాలు ఇంటర్నెట్ సేవలపై షట్‌డౌన్ విధించడం జరిగింది. 2023లో 39 దేశాల్లో 283 సార్లు ఇంటర్నెట్ నిలివేసిన ఘటనలు నమోదయ్యాయి.

భారత్ కంటే మయన్మార్‌లో ఎక్కువ సార్లు ఇంటర్నెట్ సేవలు నిలిపేశారు. 2024లో అక్కడ 85 పర్యాయాలు ఇంటర్నెట్ బంద్ చేశారు. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వం ఉందన్న విషయం మనందరికీ గుర్తుండే ఉంటుంది. అందుకే అక్కడ పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక మన దాయాది దేశం పాకిస్థాన్‌లో 21 సార్లు ఇంటర్నెట్ నిలిపివేసింది. ఆ దేశ చరిత్రలో ఇన్నిసార్లు ఇంటర్నెట్ షట్‌డౌన్ చేయడం ఇదే ప్రథమం. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా 19 పర్యాయాలు ఇంటర్నెట్ రాకుండా చేసింది. ఇందులో ఏడు సార్లు ఉక్రెయిన్‌లోనే ఇంటర్నెట్ ఆపేసింది. యుద్ధం, హింసాత్మక ఘటనల కారణంగా 2024లో ప్రపంచవ్యాప్తంగా 11 దేశాల్లో 103 సందర్భాల్లో ఇంటర్నెట్ బంద్ చేశారు.

**మణిపూర్‌లో అత్యధికం**

మనదేశంలో గతేడాది కేంద్రపాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాల్లో కనీసం ఒకసారైనా ఇంటర్నెట్‌ను నిలిపివేయడం జరిగింది. కల్లోలిత మణిపూర్‌లో అత్యధికంగా 21 పర్యాయలు ఇంటర్నెట్ సేవలను ఆపేశారు. హరియాణా(12), జమ్మూకశ్మీర్(12) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఆందోళన కార్యక్రమాలతో 41 సార్లు, మతఘర్షణలతో 23 సార్లు, ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల సమయంలో ఐదు పర్యాయాలు ఇంటర్నెట్ నిలిపివేశారు. తరచుగా ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిజిటల్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం ఇండియా చేస్తున్న ప్రయత్నాలకు ఇలాంటి చర్యలు విఘాతం కలిగిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత దేశం ఇటీవల ప్రవేశపెట్టిన టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023,టెలికాం సస్పెన్షన్ రూల్స్ 2024 గురించి కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయానికి గల కారణాలను సమీక్షించడానికి చట్టంలో స్వతంత్ర పర్యవేక్షణ యంత్రాంగాలు లేవని విమర్శకులు వాదించారు. కూడా ఆయన నివేదిక ఆందోళనలను లేవనెత్తింది, ఇది 1885 టెలిగ్రాఫ్ చట్టం నుండి వలసరాజ్యాల కాలం నాటి నిబంధనలను నిలుపుకుంది. షట్‌డౌన్ ఆర్డర్‌లను సమీక్షించడానికి చట్టంలో స్వతంత్ర పర్యవేక్షణ యంత్రాంగాలు లేవన్న విమర్శలు బలంగా వినిపించాయి.




## అరగంటలో 350 కిలోమీటర్ల జర్నీ!




**న్యూఢిల్లీ:** ఢిల్లీ నుంచి జైపూర్(రాజస్థాన్) మధ్య దూరం 300 కిలోమీటర్లు ఉంటుంది. అంతటి దూరాన్ని నిమిషాల్లో చేరుకోగలిగితే ఎలా ఉంటుంది?.. ఇలాంటి హైస్పీడ్ ప్రయాణం కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ తొలి అడుగు వేసింది. ఐఐటీ మద్రాస్ ఆలోచనతో భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది. హైపర్‌లూప్ అనేది అత్యంత అధునాతనమైన రవాణా వ్యవస్థ. గంటకు వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం ఈ రవాణా వ్యవస్థ లక్ష్యం. సుదుర గమ్యాలను నిమిషాల వ్యవధిలో చేరుకునేలా చేయడమే దీని ఉద్దేశం. అందుకే దీన్ని రవాణా వ్యవస్థలో హైపర్‌లూప్‌ను గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్నారు. వందేభారత్ తర్వాత బుల్లెట్ రైల్ మీద దృష్టిసారించిన భారతీయ రైల్వే ఇప్పుడు మరో ఘనత వైపు అడుగులేస్తోంది. భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు. ఐఐటీ మద్రాస్ సహకారంతో 422 మీటర్ల దూరం ఉన్న ట్రాక్‌ను రూపొందించారు. ఈ హైపర్‌లూప్ ప్రాజెక్టు వాస్తవరూపం దాలిస్తే అరగంటలోపే ఢిల్లీ నుంచి జైపూర్‌కు చేరుకోవచ్చన్నమాట. రోడ్డు, రైలు, నీరు, వాయు రవాణా మార్గాల తర్వాత ఫిఫ్త్ ట్రాన్స్‌పోర్టేషన్‌గా హైపర్‌లూర్‌ను చెబుతుంటారు. వాక్యూమ్ ట్యూబ్స్‌లో పాడ్స్ ద్వారా ప్రయాణమే హైపర్‌లూప్. గొట్టాల్లాంటి ఆ నిర్మాణాల్లో గాలి నిరోధకత.. పాడ్‌లను అధిక వేగంతో ప్రయాణించేలా చేస్తుంది. 2013లో ఇలాన్ మస్క్ ప్రచారంతో దీని గురించి ఎక్కువ చర్చ నడిచింది. అమెరికా, చైనా ఇలా చాలా దేశాలు ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాల్లో ఉన్నాయి. ప్రధాన నగరాలను అనుసంధానించడం కోసమైనా హైపర్‌లూప్ టెక్నాలజీ వినియోగంలోకి తేవాలని యూఏఈ సైతం భావిస్తోంది.

# గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయింది

**గౌహతి :** అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వ శర్మ పాలనలో అసోం రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయిందన్నారు. ఆ విధంగా దేశ పురోగతికి అసోం రాష్ట్ర సహకారం క్రమక్రమంగా పెరుగుతోందని తెలిపారు. మంగళవారం రాజధాని గౌహతిలో అడ్వాంటేజ్ అసోం 2.0 బిజినెస్ సమ్మిట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. తూర్పు, ఈశాన్య ప్రాంతాలు దేశం భవిష్యతులో కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టాయన్నారు. అందులోభాగంగా అసోం పురోగతి.. ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలుస్తోందన్నారు. ఇక 2018లో అడ్వాంటేజ్ అసోం సదస్సు నిర్వహించారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఆ సమయంలో ఈ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి విలువ రూ. 2.75 లక్షల కోట్లు ఉండగా.. నేడు అది రూ. 6 లక్షల కోట్లకు చేరుకొందని ప్రధాని నరేంద్ర మోదీ గణాంకాలతో సహా సోదాహరణగా వివరించారు.

అలాగే బీజేపీ పాలనలో జరిగిన అభివృద్ధిని సైతం ఆయన విపులీకరించారు. 2014కు ముందు అసోంలోని బ్రహ్మపుత్ర నదిపై మూడు బ్రిడ్జిలు మాత్రమే ఉండేవని. కానీ గత పదేళ్లలో ఈ నదిపై నాలుగు కొత్త బ్రిడ్జిలు నిర్మించామని తెలిపారు. ఇక గత యూపీఏ హయాంలో అంటే.. 2009 నుంచి 2014ల మధ్య అసోంకు రూ. 2,100 కోట్ల మేర రైల్వే బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే.. ఎన్డీయే ప్రభుత్వ పాలనలో ఆ కేటాయింపులు కాస్తా రూ.10 వేల కోట్లుకు చేరుకుందని ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈశాన్య రాష్ట్రాల్లో ఒకటైన అసోంలో వివిధ మార్గాల్లో విమాన సర్వీసులు సైతం భారీగా పెరిగాయన్నారు. గతంలో యూపీఏ హయాంలో కేవలం 7 మార్గాల్లోనే విమానాలు నడిచేవని.. కానీ ప్రస్తుతం 30 మార్గాల్లో విమాన సర్వీసులు నడుస్తున్నాయని ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారు. భారత్‌లో దాదాపు 50 శాతానికి పైగా సహజ వాయువు అసోం నుంచే లభిస్తోందని గుర్తు చేశారు. దీంతో ఈ రాష్ట్రంలోని రిఫైనరీల కెపాసిటీని గణనీయంగా పెంచామన్నారు.

అలాగే రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, గ్రీన్ ఎనర్జీ తదితర రంగాలు దూసుకు పోతున్నాయని తెలిపారు. పశ్చిమ భారతావనిలో అసోం అతిపెద్ద తయారీ హబ్‌గా మారేందుకు మరెంతో కాలం పట్టదని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకోసం అసోంకు కేంద్రం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని మోదీ స్పష్టమైన హామీ ఇచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అసోం ఆర్థికంగా పురోగమించిందని తెలిపారు. అందుకు తేయాకు, సహజ వాయువులు, హైడ్రోకార్బన్ పుష్కలంగా ఉండేవని.. ఆ యా రంగాల నుంచి వచ్చే ఆదాయం కారణంగా.. జాతీయ ఆర్థికాభివృద్ధిలో అది 4 శాతంగా ఉండేదన్నారు. ఈ సమ్మిట్‌కు టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, రిలయన్స్ సంస్థ సీఎండీ ముఖేష్ అంబానీ, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదాని, వేదాంత సంస్థ గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్‌తోపాటు జేఎస్‌డబ్ల్యూ గ్రూప్స్ సీఎండీ సజ్జన్ జిందాల్ తదితరులు హాజరయ్యారు. అలాగే పలువురు కేంద్ర మంత్రులు, వివిధ దేశాల రాయబారులతోపాటు దాదాపు 60 దేశాలకు చెందిన ప్రతినిధులు సైతం ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు.




## నయవంచన ఎక్కువ కాలం సాగదు..




మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా అన్నాడీఎంకే వరుస ఓటములు చవిచూడటానికి ఆ పార్టీలో కొనసాగుతున్న ఏక నాయకత్వమే కారణమని తమిళనాడు మరో మాజీ సీఎం ఓ పన్నీర్‌సెల్వం అన్నారు. జయ లలిత జయంతి సందర్భంగా మెరీనాబీచ్ కామరాజర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పన్నీర్ సెల్వం నివాళులు అర్పించారు. తన అనుచరులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పన్నీర్ సెల్వం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారని, ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారని అన్నారు. ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుందని చెప్పారు. ఇప్పుడు ఏక నాయకత్వం వచ్చినప్పటి నుంచి పార్టీ ప్రతిష్ట క్రమంగా తగ్గుతూ వస్తోందని అన్నారు. అన్నాడీఎంకే పార్టీలోని సీనియర్ నేతలంతా పార్టీ నాశనమైనా పరవాలేదుగానీ ఏక నాయకత్వమే కావాలని కోరుకుంటున్నారని, ఇది మంచిది కాదని పన్నీర్ సెల్వం చెప్పారు. పార్టీలో నిరంకుశధోరణి పెరుగుతోందని ఆరోపించారు. పార్టీ నుంచి విడిపోయినవారిందరినీ కలుపుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే అన్నాడీఎంకే గెలిచి అధికారంలోకి వస్తుందని అన్నారు. అయితే ఆ దిశగా పార్టీ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమని ఓపీఎస్ వ్యాఖ్యానించారు. ఓపీఎస్ వ్యాఖ్యలను పళనిస్వామి తిప్పికొట్టారు. 'తోడేలు, గొర్రె పిల్ల కలిసి సాగుచేస్తే మంచి పంట దిగుబడి వస్తుందా..? నమ్మకస్తుడు, రాజద్రోహి ఒకేచోట ఉండగలరా..? మీరు చెప్పింది జరగడం అసాధ్యం' అని పన్నీర్ సెల్వం పేరును ప్రస్తావించకుండా పళని స్వామి వ్యాఖ్యానించారు. అందుకు పన్నీర్ సెల్వం కూడా పళనిస్వామి పేరును ప్రస్తావించకుండానే.. జయలలితకు అత్యంత నమ్మకస్తుడిని తానేనని, అసలు అన్నాడీఎంకే తనదే అవుతుందని, నీ నయవంచన ఎక్కువకాలం సాగదని కౌంటర్ ఇచ్చారు.

# ఏడాది ముందే నుంచి ఎన్నికల హడావిడి

**చెన్నై :** తమిళనాట ఎన్నికలకు ఏడాది సమయం ఉంది.. అయితే అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.. ముగ్గురు బడా సినీ హీరోల వైఖరి ఇందుకు ప్రధాన కారణం.. సూపర్ స్టార్ రజనీకాంత్, విభిన్న కథానాయకుడు కమల్ హసన్, మాస్ హీరో విజయ్? ఈ ముగ్గురు ఒక్కో దారిలో ఉండడం ఇప్పుడు అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారడానికి కారణం అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. తమిళనాట రాజకీయాలను సినీ పరిశ్రమను వేరు చేసి చూడలేం. దశాబ్దాలుగా అక్కడ రుజువైన అనుభవాలెన్నో? డీఎంకే ని దశాబ్దాలుగా బలమైన పార్టీగా నడిపిన శక్తిగా చెప్పబడే దివంగత కరుణానిధి మొదలు.. అంతటి కరుణానిధి తో విభేదించి సొంత పార్టీని స్థాపించి సక్సెస్ కొట్టిన అప్పటి సంచలన హీరో ఎం.జి.రామచంద్రన్.. కీలక బాధ్యతలు చేపట్టిన జయలలిత ఎంజీఆర్ మరణానంతరం పార్టీని లీడ్ చేసి దశాబ్దాన్నరకి పైగా పార్టీని సక్సెస్ చేయగలిగారు.. ఆ తర్వాత నటుడు విజయ్ కాంత్ కూడా పార్టీని స్థాపించి కొంతమేర తన ప్రభావం చూపగలిగారు.. అయితే దశాబ్దాలుగా సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా నేరుగా రాజకీయాల్లోకి వస్తారని బలమైన చర్చ జరిగిన ఆయన మాత్రం రాజకీయాల్లోకి రాలేదు. 90వ దశకంలో డీఎంకేకి రజనీకాంత్ మద్దతు ఇచ్చిన సమయంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.. 2011లో రజనీకాంత్ ఏడీఎంకేకి ఓటు వేస్తూ ఉన్న దృశ్యాలు నిమిషాల్లో వైరల్ గా మారాయి.. ఆ ఎన్నికల్లో తన మద్దతు జయలలిత నేతృత్వంలోని ఏడీఎంకేకు ఇచ్చారన్న సంకేతాలు వెళ్లాయి.. అయితే రాజకీయంగా జయలలితతో నేరుగా రజనీకాంత్ కు ఎప్పుడూ విభేదాలు మాత్రమే చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.. ఇద్దరి మధ్య చెప్పలేనంత వైరం అనేది ఎప్పుడు ఉండనే ఉండేది.. అవి తమిళనాడు మొత్తం తెలిసిన విషయమే.. 2017లో రజనీకాంత్ పొలిటికల్ ఎంట్రీ దాదాపు ఖాయమని వార్తలు వచ్చాయి అభిమానులతో వరుస సమావేశాలు కూడా జరిగాయి.. కానీ ఉన్నటువంటి రాజకీయాల్లోకి రావడం లేదని ఆయన ప్రకటించిన పరిస్థితిని కూడా చూశాం..రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడం లేదన్న ప్రకటన తర్వాత విజయ్ రాజకీయాల్లోకి వస్తారని చర్చ జరిగింది.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి రావడమూ జరిగింది. నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకె సొంతంగా కూటమిని ఏర్పాటు చేస్తుందా లేదా ఉన్న బలమైన పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుందా అన్నది ప్రస్తుతానికి క్లారిటీ లేదు.. కానీ మొత్తానికైతే మాత్రం రాజకీయాల్లో తానేంటో చూపించాలన్న కసితో మాత్రం విజయ్ రాజకీయం చేస్తున్నట్టు తాజా పరిస్థితులు చెబుతున్నాయి. ఇక విజయ్ కంటే ముందే పార్టీని స్థాపించిన నటుడు కమలహాసన్ 2021లో పోటీ చేసి సత్తా చాటలేదు.. అయినా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో డీఎంకె కూటమికి కమలహాసన్ మద్దతు ఇచ్చారు.. డీఎంకే ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. కమల్ హాసన్ కు డీఎంకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.. త్వరలో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లో తొలి స్థానం కమల్ కు ఇచ్చేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.. దీంతో డీఎంకేకి కమలహాసన్ దగ్గరగా ఉండడం అనేది క్లారిటీగా ఉన్న అంశం. ఇక నటుడు రజనీకాంత్ ఒకప్పుడు డిఎంకెకి మద్దతు ఇవ్వడం ఆ తర్వాత తాను వేసిన ఓటు ద్వారా ఏటీఎం కేకే మద్దతుగా ఉన్నానన్న సంకేతాలు ఇవ్వడం ఒకసారి తీవ్రంగా చర్చ జరిగింది. రెండింటికి మించి ప్రధాని నరేంద్ర మోడీతో రజనీకాంత్ కు మంచి సాన్నిహిత్యం ఉంది. ప్రస్తుతం తమిళనాడులో జయలలిత మరణం తర్వాత మూడు ముక్కలుగా చీలిపోయిన ఏడిఎంకేని ఒక తాటిపైకి తెచ్చి కూటమిగా ఏర్పాటు చేసి ఎలాగైనా తమిళనాడులో అధికారం దక్కించుకోవాలనేది బిజెపి వ్యూహంగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా రజనీకాంత్ జయలలిత నివాసానికి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. జయంతి సందర్భంగా వెళ్లారని చెబుతున్నా.. జయలలిత భౌతికంగా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇంటికి వెళ్ళని రజనీకాంత్ ఇప్పుడు వెళ్లడం.. జయలలిత మేనకోడలితో మాట్లాడి జయలలితకు నివాళులర్పించడం అనేది ప్రస్తుతం రాజకీయంగా తీవ్రంగా చర్చ జరుగుతోంది. బిజెపి వేసుకున్న ప్లాన్ లో భాగంగా ఏడిఎంకేలో వివాదాలను దూరం చేసి అందర్నీ కలిపి బిజెపికి కలిసోచ్చేలా రజనీకాంత్ వ్యవహరిస్తున్నారా..? అన్న చర్చ కూడా జరుగుతోంది. డీఎంకేకి సినీ పరిశ్రమ నుంచి కమలహాసన్.. ఇక నటుడు విజయ్ సొంతంగా పార్టీ ఏర్పాటు చేసుకోగా.. రజినీకాంత్ ను ఏడీఎంకే అనుకూలంగా మార్చుకుంటుందన్న డిస్కషన్ కూడా జరుగుతుంది.. తమిళనాడులో ముగ్గురు బడా సినీ హీరోలు తలోదిక్కుగా ఉంటున్న తాజా పరిణామాలు ఇటు తమిళనాడులో.. అటు జాతీయ రాజకీయాల్లో మోస్ట్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.



## 2 రోజుల్లోనే రూ. 30,77,000 కోట్ల పెట్టుబడులు



భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మారుస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో 2 రోజుల పాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ చివరి రోజైన నేడు అమిత్ షా హాజరైన క్రమంలో పేర్కొన్నారు. ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారన్న ఆయన, ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో గనులు, ఖనిజాలు కూడా సమృద్ధిగా ఉన్నాయన్నారు. గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయని, రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు. దీంతో మధ్యప్రదేశ్ దేశానికి పత్తి రాజధానిగా మారిందన్నారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్‌తో రూ. 30,77,000 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగాయని అమిత్ షా ప్రస్తావించారు. రెండు రోజుల్లో రెండు వందలకు పైగా భారతీయ కంపెనీలు, రెండు వందలకు పైగా గ్లోబల్ కంపెనీల %జజుూ%లు, ఇరవైకి పైగా యూనికార్న్ వ్యవస్థాపకులు, యాభైకి పైగా దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చారని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్‌కు కూడా ఒక ముఖ్యమైన రాష్ట్రంగా పరిగణించబడుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి మంచి వాతావరణం లభిస్తుందని తాను హామీ ఇస్తున్నట్లు చెప్పారు అమిత్ షా. అంతేకాదు ఎంపీ మన దేశ గొప్ప వారసత్వాన్ని కూడా గుర్తు చేస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. దీంతోపాటు 2047 నాటికి మన దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందులో మధ్యప్రదేశ్ ముఖ్యమైన సహకారాన్ని కలిగి ఉంటుందన్నారు. ఈ క్రమంలో భారతదేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, వివిధ రంగాలలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన విధానాలు భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మార్చడంలో సహాయపడతాయన్నారు. ఇక్కడ అభయారణ్యం, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి కూడా ఉందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సును ఫిబ్రవరి 24న ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇది ఫిబ్రవరి 25న ముగిసింది. దేశంలోని అనేక మంది కీలక పారిశ్రామికవేత్తలు ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించారు.

# ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్

-మొదటిపేజీ తరువాయి

ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం.

దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం.



సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని" చెప్పారు.

# ఆ విషయం నిరూపించాలి..

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. సినిమా నటులు, జడ్జీలు, మీడియా ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. సీబీఐ దర్యాప్తు చేస్తే మేం నిగ్గు తేలుస్తాం. మూసీ ప్రక్షాళనకు మేం ఎక్కడ అడ్డుకుంటున్నాం. మూసీ ప్రక్షాళన కు మేం వ్యతిరేకం కాదురేవంత్ మెట్రో నిర్మాణం చేస్తే మేం ఎందుకు అడ్డుకుంటాం. లేనిపోని ఆరోపణలు చేసి దిగజారి రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వద్ద మార్కులు వూయించుకోవడానికి కేంద్ర మంత్రులను, మోదీని తిడుతున్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ను తెలంగాణకు అదనంగా తెచ్చింది మేమే. రాజకీయాలకు అతీతంగా కృష్ణా జలాల తరలింపును అడ్డుకోవాలి' అని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఇవాళ(మంగళవారం) ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు.

సిద్దిపేట : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామాకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు (%ఋస్రప్త్రబఋఅఋఅ ఋశీ%) మాస్ సవాల్ విసిరారు. పనిచేశా.. ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు.. పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు.

ఈ కార్ రేస్ కేసులో నిందితులను ఎందుకు అరెస్టు చేయడం



లేదని ప్రశ్నించారు. ఏసీబీ రేవంత్ ప్రభుత్వం కంట్రోల్‌లో పని చేసేదే కదా అరెస్ట్ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఆధారమైనా చూపించాలని ఛాలెంజ్ చేశారు. పాత సీఎస్ సోమేష్ కుమార్ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పిన వాళ్లు.. ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు.

### కాంగ్రెస్‌లో బీసీని ఎందుకు సీఎం చేయలేదు..

అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరు ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్‌లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పంచన చేరారు, కానీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని మండిపడ్డారు. ఇతర పార్టీలో నాయకులను కొన్నట్లుగా బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉద్ఘాటించారు.

బీసీలలో ముస్లింలను రేవంత్ రెడ్డి కలిపారని ఆరోపించారు. నూటికి 55శాతం బీసీలు ఉంటే వారికి ఉన్న వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీని ఎందుకు సీఎం చేయలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు మోదీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీకి కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని చెప్పారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ముందుగా ధామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు నిర్ణయించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

### నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసింది: ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 14నెలల్లోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. తన కోసం మూడు రోజులు కష్టపడితే తాను ఆరేళ్లు మీ కోసం కష్టపడతా నిరుద్యోగులకు అండగా ఉంటానని మాటిచ్చారు. ఎమ్మెల్సీ జీతం నుంచి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి హామీ ఇచ్చారు.

# వారి నిర్లక్ష్యమే- వీరికి శాపం

**మహబూబ్ నగర్ :** నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం ప్రాజెక్టును ఆనుకుని నిర్మిస్తున్న ఎస్ ఎల్ బీసీ టన్నెల్ . టన్నెల్‌లో చిక్కుకున్న వివిధ రాష్ట్రాలకు చెందిన 8 మంది కార్మికులు క్షేమంగా బయటపడతారా, లేదా ఇదే ఉత్కంఠత సర్వత్రా నెలకొంది. అయితే ఈ ప్రమాదం ఏదో కాకతాళియంగా జరిగింది కాదు. ప్రకృతి ప్రకోపమో కాదు, కేవలం నిర్లక్ష్యం. ఎస్ ఎల్ బీసీ ని ఆది నుంచి వెంటాడుతున్న నిర్లక్ష్యం. ఇదే ఈరోజు ఎనిమిది మంది ప్రాణాలను డేంజర్‌లో నెట్టింది. వారు ప్రాణాలతో బతికిబట్టకట్టడమంటే సాధారణ విషయం కాదు. అందుకే ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా ఇలా కేంద్ర, రాష్ట్ర బలగాలు, నిపుణులు గత మూడు రోజులుగా కార్మికులను ప్రాణాలతో టన్నెల్ నుంచి బయటకు తెచ్చిందుకు చేయని ప్రయత్నం లేదు. ఎప్పుడు ఆపరేషన్ సక్సెస్ అవుతుందో తెలియని అయోమయం ఓ వైపు, లోపల చిక్కుకున్న వారు క్షేమంగా ఉండాలని, తిరిగి ప్రాణాలతో తమ చెంతకు చేరాలని కుటుంబ సభ్యుల ప్రార్థనలు మరోవైపు, ఇలా దోమలపెంటలో ఉద్విగ్న పరిస్థితులు నెలకొన్నాయి. ఆదిలోనే హంసపాదు అన్నట్లు ఎస్ ఎల్ బీసీ శంకుస్దాన మొదలు నేటి వరకూ అన్ని అవాంతరాలే. అంచానలకు మించి అవరోధాలే ఎదురవుతూనే ఉన్నాయి. శ్రీశైలం ద్వారా 30 టిఎంసీల కృష్ణా నీటిని టన్నెల్ ద్వారా తరలించిన తెలంగాణలో 4లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు , హైదరాబాద్ కు త్రాగునీటి కష్టాలను తీర్చాలనే సంకల్పంతో 2004లో ఎస్ ఎల్ బీసీ శంకుస్దాన చేసి, పనులు ప్రారంభించారు. నాలుగేళ్లలో టెన్నెల్ తవ్వకం పూర్తి చేసి నీటిని టెన్నెల్ మార్గం ద్వారా ప్రధాన కాలువలు,అటు నుండి వ్యవసాయ భూములకు తరలించాలి. కాని నాలుగేళ్లలో నిర్మాణం పూర్తి చేసుకోవాల్సిన ఎస్ ఎల్ బీసీ నేటికి రెండు దశాబ్ధాలు, ఏకంగా ఇరవై ఏళ్లు దాటినా నేటికీ పనులు ముందుకు సాగడం లేదు. అవాంతరాలే ఎదరువుతూనే ఉన్నాయి. తాజాగా టన్నెల్‌లో 14 కిలోమీటర్ వద్ద పైభాగం విరిగిపడటంతో అప్పటికే పనిలో ఉన్న 50 మంది కార్మికులు ప్రాణాలు అరచేతపట్టుకుని పరుగులు పెడుతూ మిగతావారు తప్పించుకుని బయటకు రాగా, 8 మంది ఇంకా లోపలే మృత్యువుతో పోరాడుతున్నారు.టన్నెల్ మార్గంలో గత కొద్ది నెలలుగా ముఖ్యంగా పైకప్పు భాగంలో లీకేజ్ జరుగుతోంది. ఆ లీకేజ్‌ని తాత్కాలికంగా కాంక్రీట్ వేసి ఆపే ప్రయత్నం చేశారు. కొంత వరకు లీకేజి ఆగినట్లు కనిపించినా, పూర్తిగా ఆగకపోవడంతో అమాంతం కూలే పరిస్థితి వచ్చిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు నాలుగేళ్ల క్రితం టన్నెల్‌లో పని చేసే బోరింగ్ మిషన్ పాడైతే దానిని రిపేరు చేయడానికి ఏకంగా నాలుగేళ్ల సమయం పట్టింది. ఆ తరువాత కొత్త బోరింగ్ మిషన్ అమర్చి కేవలం కిలోమీటర్లు తవ్వగానే అది కాస్తా చెడి పోయింది. ఆ తరువాత 2023 జనవరి నుంచి అనివార్య కారణాల వల్ల అవుట్ లెట్ పనులు ఆగిపోయాయి. మట్టి రాళ్లు అడ్డుగా పడిపోవడంతో పనులు ముందుకు సాగలేదు. టన్నెల్ బోరింగ్ మిషన్ మూడేళ్లుగా నీటిలో ఉండిపోయింది. ఇలా ఒకటేమిటి ఎస్ ఎల్ బీసీ ప్రారంభమైన నాటి నుంచి అన్ని అడ్డంకులే, అంతేకాదు అంచనా వ్యయం కూడా ఊహలకందని స్థాయిలో పెరిగిపోయింది. 2024లో 1925 కోట్ల రూపాయలున్న అంచనా వ్యయం ఇప్పుడు ఏకంగా 4637 కోట్లకు చేరుకుంది. ఎట్టకేలకు 2026 నాటికైనా పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకెళ్తుంటే, ఇదిగో ఇలా ఊహించని పెను ఉపద్రవం మళ్లీ బ్రేక్ వేసింది. ఇలా సంకల్పం మంచిదైనా, మారుతున్న ప్రభుత్వాల నిర్లక్ష్యంఎస్ ఎల్ బీసీ పాలిట శాపంగా మారింది.

## ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యుడిషీయల్ కమిషన్ ఏర్పాటు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజా ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం వల్ల ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం జరిగింది. ఇంతకు ముందు సుంకిశాల, పెద్దవాగు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదు, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ ప్రమాదాలపై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ కమీషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి. గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి సహా, అనేక అంశాలపై న్యాయ కమీషన్‌ల ఏర్పాటు కోసం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అనేక న్యాయ కమీషన్‌లు ఏర్పాటు చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. తాజా ప్రమాదాలపై న్యాయ కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మేము మా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఆర్మీ, ఇతర సంస్థల సహాయంతోఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెంటనే వెనక్కి తీసుకువచ్చేలా ప్రభుత్వం మరింతగా కృషి చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

## పాక్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీనే. కారు రేస్‌లో కేటీఆర్ హస్తం ఉందని కేబినెట్ మంత్రులు అన్నారు. మరి కేటీఆర్ కు ఎందుకు నోటీసు ఎందుకు ఇస్తలేరు?" అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోలు అక్రమాలు విచారణ ఎందుకు బయట పెట్టడం లేదు..?. కేసీఆర్‌కు నోటీసు ఇచ్చే ధైర్యం కాంగ్రెస్‌కు లేదు. జన్వాడ ఫార్మ్ హౌస్ ఎందుకు కూల్చట్లేదు?. సీఎం రేవంత్ అరెస్టు అయింది.. జైల్లో ఉంది.. జన్వాడ కేసులోనే.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ది చీకటి ఒప్పందం. 15 వేల కోట్ల రూపాయలే మూసీ ప్రక్షాళన అంచనా. రాబర్ట్ వాద్రా కళ్లలో ఆనందం కోసమే రేవంత్ రెడ్డి తాపత్రయం. అధి నాయకురాలు అల్లుడి ఆనందం కోసం మూసీ ప్రక్షాళన అంచనా లక్ష కోట్లకు పెంచింది సీఎం రేవంతే. నోటిఫికేషన్ ఇచ్చింది కేవలం 20 వేల ఉద్యోగాల కోసమైతే.. 51 వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు ఎలా చెబుతున్నారు..?" అని బండి సంజయ్ నిలదీశారు.

## మార్చి ఒకటి నుంచే రేషన్ కార్డులు జారీ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

## ఏనుమాముల మార్కెట్ కు పోటెత్తిన మిర్చి-

ధర పడిపోతుండటంతో రైతుల్లో దిగులు



**వరంగల్,:** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు ఎర్ర బంగారం పోటెత్తింది. యార్డు మొత్తం మిర్చి బస్తాలతో నిండిపోయింది. సుమారు 80 వేల మిర్చి బస్తాలు మార్కెట్ కు వచ్చాయి. అయితే ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర రావడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆసియాలోనే రెండో అతి పెద్ద మార్కెట్ గా పేరున్న వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సోమవారం ఎరుపెక్కింది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకురాగా.. యార్డు మొత్తం బస్తాలతో నిండిపోయింది. వరుసగా శని, ఆదివారం రెండు రోజుల పాటు వ్యవసాయ మార్కెట్ కు సెలవులు రావడం, సోమవారం తిరిగి మార్కెట్ ఓపెన్ కావడంతో రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకొచ్చారువివిధ ప్రాంతాల నుంచి సుమారు 80 వేల బస్తాలతో రైతులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డుకు రాగా, యార్డు మొత్తం ఎర్ర బంగారంతో నిండిపోయింది. కాగా ఓ వైపు మార్కెట్ యార్డుకు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకు వస్తున్నా.. ఆశించిన స్థాయిలో రేటు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కు దేశీ మిర్చి, వండర్ హాట్, యూఎస్ 341, డీడీ, దీపిక ఇలా వివిధ రకాల మిర్చి వస్తుండగా, దేశీ మిర్చి మినహా మిగతా ఏ రకానికీ 20 వేల గరిష్ట ధర రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో మిర్చి ధరలు రోజురోజుకు పడిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడి, వచ్చిన దిగుబడి, మార్కెట్ లో పలుకుతున్న ధరకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ వ్యాపారులంతా కుమ్మక్కై మిర్చి ధరలు తగ్గిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ ఎగుమతులు తగ్గడమే మిర్చి ధర పడిపోవడానికి కారణమని వ్యాపారులు చెబుతుండటం గమనార్హం. కాగా గతేడాది క్వింటా మిర్చి రూ.20 నుంచి 40 వేలు పలికింది.ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో ధరలు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. లక్షల్లో పెట్టుబడి పంటలు సాగు చేస్తే మార్కెట్ లో రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకే ధర కడుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని మిర్చి రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.కొంతమంది రైతులు ఆర్థిక పరిస్థితులు బాగోలేక మిర్చి తగ్గువ రేటుకే అమ్ముకుంటుండగా, మరికొందరు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చుట్టూ ఉన్న కోల్డ్ స్టోరేజీలు మిర్చి బస్తాలతో నిండిపోతున్నారు. కాగా గతేడాది కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో చాలా మంది వ్యాపారుల మిర్చి బస్తాలు కూడా కోల్డ్ స్టోరేజీల్లోనే మూల్గుతున్నాయి. ఇప్పటికే దాదాపు 10 లక్షల బస్తాలకుపైగా కోల్డ్ స్టోరీజీల్లో నిల్వ ఉండగా, అందులో 90శాతానికిపైగా వ్యాపారులే కావడం గమనార్హం. ఇదిలాఉంటే ఈసారి కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో మిర్చి ధర పెరగడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. మున్ముందు మరింత ధర పతనం అయ్యే అవకాశం లేకపోలేదని స్పష్టం చేస్తున్నారు.వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా పడిపోయినప్పుడు, రాష్ట్రాలు సాయం కోరితే మద్దతు ధర పథకాల పరిధిలోకి రాని వ్యవసాయ ఉత్పత్తులను కేంద్రం సేకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆ నష్టాలను భరిస్తుంది. దీనికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని పేరు పెట్టారు. కేంద్రం గిట్టుబాటు ధర ప్రకటించే వాణిజ్యపంటల జాబితాలో మిర్చి చేర్చకపోవడం వల్ల మిర్చికి ఈ ఫథకాన్ని అమలు చేస్తున్నారు. ఎగుమతులు కేంద్రం చేతిలోనే ఉంటాయి కాబట్టి..ఎగుమతి విధానంపై కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకుంటే డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

# సంపాదకీయం

## 'ఉచితా'ల మీద ఆగని రగడ

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ కోర్టులో విచారణ సందర్భంగా ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న ఉచిత పథకాలపై వ్యాఖ్యానించారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పోటీపడి ఉచితాలు వాగ్దానం చేస్తున్నాయని, అది మంచి పద్ధతి కాదని, ఉచితాలను పంచి పెట్టటం వలన ప్రజలు పని చేయటం మానేస్తున్నారని, వుచితాలు పంచటం ద్వారా మనం పరాన్న భుక్కు వర్గాన్ని తయారు చేస్తున్నామా? అని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో లాడ్లీ బెహన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టటంతో ప్రజలు వుచితాల పైనే ఆధారపడుతున్నారని, పని చేయటానికి యిష్టపడటం లేదని, పని చేయకుండా వుచిత రేషన్ పొందుతున్నారని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఆ కేసుకు సంబంధించి వచ్చిన సీనియర్ లాయర్ – ప్రశాంతి భూషన్– కలుగజేసుకొని చాలా మంది గ్రామాల నుంచి పట్టణాలకు వస్తున్నది, సరైన పని దొరక్కపోవటం వల్లనే, కదా! అని అన్నారనుకోండి. ఒక్క జస్టిస్ గవాయ్ మాత్రమే కాదు. దేశంలోని సంపన్న వర్గాలన్నీ కలిసి పేదల మీద కత్తి కట్టాయి. ఉచితాల రద్దు కొరకు, పని గంటల పెంపు కొరకు పెద్ద యెత్తున ప్రచారం చేస్తున్నాయి. కార్పొరేట్ మీడియా వారికి వూడిగం చేస్తూ వుంది. మనదేశాన్ని ప్రపంచంలో నంబరు వన్‌గా తయారు చేయటానికే యిదంతా, అని అంటున్నారు. అంతిమ పరిశీలనలో యిదంతా వారి స్వార్థం కొరకేనని, దేశ ప్రయోజనం యిందులో యిసుమంతయినా లేదని తేలుతుంది. జస్టిస్ గవాయ్, తాను వ్యవసాయ కుటుంబాన్నుండి వచ్చినంత మాత్రాన తనకు వ్యవసాయం గురించి అంతా అర్థమౌతుందా? ఏది అర్థం కావాలన్నా, ముందు దాన్ని గురించి అధ్యయనం చేయాలి. వారు అధ్యయనం చేశారా? వారు చేశారో, చెయ్యలేదో నాకు తెలియదు. నేను కూడా వ్యవసాయ కుటుంబాన్నుండే వచ్చాను. ఉద్యోగానికి ముందు వ్యవసాయ పనులన్నీ చేశాను. వాటిలో వున్న కష్ట,నష్టాలన్నీ నాకు తెలుసు. అంతేకాదు, ఆరు సంవత్సరాల వ్యవధిలో రెండు దఫాలుగా గ్రామీణ ఆర్థిక, సామాజిక సర్వే నామిత్రులతో కలిసి చేశాను. ఆ సర్వే ఆధారంగా మీ ఉచితాల బండారం బయటపెడతాను. గ్రామాల్లో ఒక వ్యవసాయ కార్మిక కుటుంబానికి సంవత్సరంలో ఎన్ని దినాలు పని దొరుకుతుంది, స్త్రీలకు, పురుషులకు విడివిడిగా వివిధ సీజన్లలో యిచ్చే కూలిరేట్లు, కుటుంబంలో పని చేసే వారి సంఖ్య లాంటి వివరాలు సర్వేలో సేకరించాలి. ఈ వివరాలు వుపయోగించి వారి కుటుంబ సాంవత్సరిక ఆదాయాన్ని లెక్కించాలి. అట్లాగే ఆ కుటుంబానికి సంవత్సరం మొత్తంలో అయ్యే ఖర్చు లెక్కించాలి. ఆదాయం కంటే ఖర్చు ఎక్కువని తేలితే ఆ కుటుంబం లోటులో వుందని అనుకోవాలి. అది పస్తుల పాలవుతున్న కుటుంబం అని అర్థం చేసుకోవాలి. లేదా, అప్పుల పాలవుతున్న కుటుంబం అని అనుకోవాలి. ఆ లోటుకు కారణం మాత్రం యీ కుటుంబంకాదు. ఆ లోటుకు కారణం వారిమీద జరిగే శ్రమదోపిడీ. లేదా కూలి వానికి తగినంత పని దొరికి వుండకపోవచ్చు. లేదా, రెండూ జరిగి వుండవచ్చు. యీ కారణాలలో దేనివలన అయినా యీ లోటు యేర్పడి వుండవచ్చు. ఆ లోటుకు కారణమైన వాళ్లే (దోపిడీదారులు) ఆ లోటును భర్తీ చేయాలి. అలాంటప్పుడు అది ఉచితమెలా అవుతుంది? అది దోచుకున్న సొమ్మును పూర్తిగా గాని, పాక్షికంగా గాని తిరిగి యివ్వటమే కదా! ప్రభుత్వం పేదలకిచ్చే రాయితీలు, తాయిలాలు, అన్నీ యీ శ్రమ దోపిడీ కారణంగా ప్రభుత్వం దగ్గర పోగుపడే సామాజిక మిగులు నుండే వస్తాయి. కాబట్టి అవన్నీయేవీ "ఉచితా"లు కాదు. అవి, కూలీల కష్టార్జితం మాత్రమే. అవి "వుచితా"లని మీరు భ్రమపడుతున్నారు.ఆరు సంవత్సరాల వ్యవధిలో మేము జరిపిన రెండు సర్వేల్లో, మొదటిది 2008లో జరిగింది. వుమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 20 గ్రామాలు సర్వే చేశాము. డేటా ఎనలైజ్ చేస్తే వచ్చిన ఫలితాలలో మన విషయానికి సంబంధించినవి యీ విధంగా వున్నాయి. 1 గ్రామాల్లో భూమిలేని కుటుంబాలు దక్షిణ కోస్తా జిల్లాల్లో (ప్రకాశం జిల్లా మినహా) 70 నుండి 80 శాతం వరకు వున్నాయి. మిగిలిన జిల్లాల్లో అవి 40 నుండి 50 శాతం వరకు వున్నాయి. అంటే దక్షిణ కోస్తాలో అత్యధిక కుటుంబాలకు సెంటుభూమి కూడా లేదు. భూమిలేని వాళ్లు కూలిపని చేసుకోవలసిందే కదా! వ్యవసాయ కార్మికులు, పేదరైతుల సమాచారంతో పాటు యితర వర్గాల సమాచారం కూడా సేకరించాము. 2 గ్రామాల్లో సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు కలిసి 59.46శాతం, అంటే సుమారుగా 60శాతం కుటుంబాల వారున్నారు. వారి సగటు తలసరి, దినసరి ఆదాయాలు వరుసగా రు.18.89లు, రు.16.80లు, రు.18.28లుగా లెక్క తేలింది. ఆనాటి ప్రొ.ఎ.అర్జున్ సేన్ గుప్తా కమిటి అంచనాల ప్రకారం దారిద్ర్య రేఖ హద్దు రు.20/–లుగా లెక్క తేలింది. పై మూడు తరగతుల వారి తలసరి, దినసరి ఆదాయాలు రు.20ల కంటే తక్కువే కాబట్టి వారంతా దరిద్రంలో వున్నట్లే లెక్క. గ్రామాలలో వారి కుటుంబాలు మొత్తం 60శాతం వున్నాయి. అంటే గ్రామాల్లో సగానికి పైగా కుటుంబాలు కనీసస్థాయి జీవనం కూడా గడప లేకుండా వున్నాయని అర్థం. వారు పస్తులుంటున్నారు. వారికి న్యూట్రిషస్ ఆహారం అందటం లేదు. అంటే, కనిష్టస్థాయి జీవనం గడిపే దానికి అవసరమైనంత ఆదాయం కూడా వారికి రావటం లేదు. వారి ఆదాయంలో లోటు వుంది. ఉచితాలందుకుంటున్న జనం వీరే. ఆ "ఉచితా"లు కూడా వీరి ఆదాయాల్లో యేర్పడే లోటును పూడ్చ లేకుండా వున్నాయి. ఆ రెండవ సర్వేకూడా 20 జిల్లాల్లో, 80 గ్రామాల్లో 2014లో జరిగింది. అంటే మొదటి సర్వే తరువాత 6 సంవత్సరాలకు జరిగింది. ఆ డేటాను విశ్లేషిస్తే యీ కాలంలో కూలీలు, పేదరైతుల పరిస్థితి మరింత దిగజారిందని తేలింది. 1) యీ ఆరు సంవత్సరాలలో భూకేంద్రీకరణ పెరిగింది. గతంలో 70 నుండి 80 శాతం కుటుంబాలకు భూముల్లేవని చూశాము. అది యిప్పుడు 75 శాతం నుండి 85 శాతానికి పెరిగింది. 2) యీ కాలంలో యాంత్రీకరణ గతం కంటే బాగా పెరిగింది అంటే, కూలీలకు పనిదినాలు తగ్గాయని అర్థం. 3) కౌలు రైతులు, సన్నకారు రైతులు కూలికి పోవటం యెక్కువ యింది. మొదటి సర్వే నాటికి సన్నకారు రైతుల మొత్తం ఆదాయంలో కూలి భాగం 37శాతం మాత్రమే. అది యిప్పుడు 63.8శాతానికి పెరిగింది. కౌలురైతులకు అది 37శాతం నుండి 58.2 శాతానికి పెరిగింది. అంటే రైతులు కూలి పనులకు పోవటం యెక్కువయిందనేగా దానర్థం. వీళ్లు కూడా కూలి పనులకు ఎగబడితే కూలీల మధ్య పోటీ పెరిగి కూలిరేట్లు తగ్గుతాయి. (రైతులు కూడా కూలి పనులకు పోవటం వాళ్లకదేమీ సరదా కాదు. యిళ్లు గడవకనే వాళ్లు కూడా కూలి పనులకు పోతున్నారు.) పనిదినాలు తగ్గితే, వారి ఆదాయాల్లోని కూలి భాగం తగ్గాలి కదా! తగ్గింది. మొదటి సర్వేలో వ్యవసాయ కార్మికుల మొత్తం ఆదాయంలో కూలి భాగం 88.6శాతం వుంటే, అది రెండవ సర్వేలో 53శాతానికి పడిపోయింది. యీ తగ్గిన భాగాన్ని కొంత వరకైనా పూడ్చుకోటానికి వాళ్లెన్ని తిప్పలు పడ్డారో డేటా చూస్తే గాని మనకు అర్థం కాదు. యింతచేసినా వారి కడుపు నిండుతుందా? అనుమానమే. యిలాంటి వాళ్లను వుద్దేశించి "ఉచితా"లు యిస్తే పని చేయరు. మనం పరాన్నభుక్కులను తయారు చేస్తున్నాము అని సుద్దులు చెప్పటం యెంత అమానుషం? మరొక మాట కూడా జడ్జిగారు అంటారు. ఏమని? లాడ్లీ బెహన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టటంతో ప్రజలు "వుచితా"ల పైనే ఆధారపడుతున్నారని, పని చేయటానికి యిష్టపడటం లేదని, వ్యవసాయదారులకు కూలీలు దొరటం లేదని అన్నారు. కూలీలు దొరకకపోవటానికి, యీ "ఉచితా"లకు యెలాంటి సంబంధం లేదు జడ్జిగారూ! గ్రామాల్లో పూర్వం 5,6 పంటలు పండించేవారు. వేరు, వేరు కాలాల్లో వేరు, వేరు పంటలు పనులు కల్పిస్తూ వుండేవి. దానివలన కూలీలకు సంవత్సరం పొడవునా (ఒక్క మండు వేసవి తప్ప) పనులు దొరికేవి. ఆయా గ్రామాల్లో తయారయ్యే పనిదినాలన్నీ ఆ గ్రామాలలో వున్న కూలీలకే దక్కేవి. కాబట్టి కూలీలకు పనిదినాలు యెక్కువగా దొరికేవి. యిప్పటికంటే వారి పరిస్థితి కొంతవరకు మెరుగ్గా వుండేది. కాని యిప్పుడు పంటల పద్ధతి మారిపోయింది. ఎక్కువగా మోనోక్రాపింగ్ పద్ధతి వచ్చింది. వూరంతా ఒకే పంట, లేదా రెండు పంటలు. ఒక్క వూరే కాదు. రాష్ట్రమంతా యింతే. కాబట్టి పనులు సీజనల్‌గా తయారయ్యాయి. ప్రధానంగా నాట్లు, కోతలు అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. మిగిలిన కాలమంతా కూలీలకు పనులుండవు. కూలీలు దొరకకపోవటానికి పంటల పద్ధతిలో వచ్చిన మార్పు ఒక ప్రధాన కారణం. కాబట్టే ప్రాంతాల మధ్య పెద్ద యెత్తున వలసలు పెరిగాయి. మనదేశంలో సంపదలకు అర్థమే లేకుండా పోయింది. ఒక్క అదానీకి వున్న ఆస్తులు – మన దేశంలో వున్న దాదాపు అన్ని నౌకాశ్రయాలు, అన్ని విమానాశ్రయాలు, లెక్కలేనన్ని విద్యుత్ కేంద్రాలు, ఖనిజ సంపదలతో నిండిన అడవులు, ప్రభుత్వం కారు చౌకగా కట్టబెట్టే పబ్లిక్ రంగ సంస్థలు – యిట్లా చెప్పుకుంటూ పోతే అది కొండవీటి చాంతాడంత అవుతుంది. ఆకలి సూచీలో మనం 105వ స్థానంలో వున్నాము. అధికారం చేతిలో వుంటే సంపద ప్రవాహాన్ని మన యిష్టమొచ్చిన దారిలోకి మళ్లించవచ్చు.

## ప్రాచీన శిల్పకళకు ప్రతిరూపం

# ధర్మపురి శివాలయం

భారత దేశ ప్రాచీన సంస్కృతీ సభ్యతలకు నిలయంగా సనాతన సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా, వేదవేదాంగ శాస్త్రాగమ, నృత్య గీత నాట్యాది సకల కళలయందు నిష్ణాతులైన ధార్మిక కార్యాదరణాసక్తులైన ప్రజానీకంతో, మరెచ్చటా కానరానన్ని ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్న పలు దేవాలయాల సముదాయం కలిగి, రాష్ట్రంలో సుప్రసిద్ధ ప్రాచీన పవిత్ర గోదావరి తీరస్థ తీర్థంగా, పుణ్య క్షేత్రంగా మిగుల ప్రాచుర్యం పొందింది నాటి అవిభక్త కరీంనగర్, నేటి నూతన జగిత్యాల జిల్లాలోని ధర్మపురి క్షేత్రం. శ్రీలక్ష్మీనరసింహ, శ్రీరామలింగేశ్వరస్వాముల దేవాలయాలు, మసీదూ పక్కపక్కనే కలిగి అనాదిగా వైష్ణవ, శైవ, ముస్లిం మత సామరస్యానికి సాక్షీ భూతంగా నిలిచియుంచీ క్షేత్రరాజం. గంభీర గౌతమీనది తీరాన వెలసి, అలనాటి శిల్పకళా చాతుర్యానికి ప్రతిబింబమై పౌరాణిక ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకుని దక్షిణ కాశిగా పేరెన్నిక గనుటకు మూలకారణమైనది ఈ క్షేత్రం లోని శ్రీరామచంద్ర స్థాపిత శ్రీరామలింగేశ్వరాలయం. భృగు మహర్షి త్రిమూర్తులను పరీక్షించిన నేపథ్యంలో, కైలాస మేగిన సందర్భంలో, నిత్యానందంలో మునిగి తేలుతూ, ఆ మహర్షి రాకను గమనింపని పార్వతీ పరమేశ్వరులను గాంచిన భృగు మహర్షి, శివుడు లింగరూపులో ఉంటూ, ఎవరిచేత పూజింపబ డకుండునట్లు శాపమిచ్చెనని పురాణాలు విశదీకరిస్తున్నాయి. తన శాప విముక్తి పరమ శివుడు, మహా విష్ణువును గురించి ఘోర తపస్సు చేయగా రామావతారంలో, ధర్మపురి క్షేత్రంలో స్వయంగా తాను లింగాన్ని ప్రతిష్టించి, పూజించి శాప నిమోచనం కలిగించ గలనని మహా విష్ణువు వరమిచ్చినట్లు స్థానిక పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. రామావతారంలో దశరథుని ఆజ్ఞానుసారం వనవాస దీక్షలో, దండకారణ్యంలో సంచరిస్తూ, ధర్మపురి క్షేత్రానికి ఏతెంచిన శ్రీరాముడు అలనాటికే వెలసి యున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఈశాన్యాన, సైకత (జసుల) లింగాన్ని ప్రతిష్ఠ చేసినట్లు, శ్రీరామునిచే స్థాపించ బడినందున శ్రీరామలింగేశ్వరుడని నామాండితుడై నట్లు స్థల పురాణం స్పష్టం చేస్తున్నది. ఆరవ శతాబ్దంలో స్థాపించబడి, ఎనిమిదవ శతాబ్దాంతం వరకూ వర్ధిల్లిన చాకుక్య రాజుల ప్రాభవంలో పునర్మించ బడిన రామేశ్వరాలయంలోని గణేశ విగ్రహములు అలనాటి శిల్పకళకు అద్దం పడుతున్నాయి. క్రీ.శ.973 నుండి 1140 వరకు పాలించిన కల్యాం చాళుక్యుల వంశానికి చెందిన విక్రమార్క బిరుదాంకితుడుగు ఆరవ విక్రముని (1076–1126) నాటి శిలాశాసనం ఈ ఆలయంలో ఉంది. ఇందులో ఈ చాళుక్యరాజు పరమేశ్వర, రణ రంగభైరవ, మార్వల భైరవ, ఆయత గంధ వారణ, విక్రమాదిత్య బిరుదులతో ప్రశంసింప బడినాడు. శాలివాహన శకం 1168 పరాభవ నామ సంవత్సర కాలం నాటి కాకతి గణపతి దేవుని శిలాశాసనం రామేశ్వరాలయంలో పూర్వపు చాళుక్య స్థంభం పైనే చెక్కబడి ఉంది. గణపతి దేవుడు ఇచటి రామేశ్వర, చండికల అంగరంగ వైభోగములకు గావించిన కొన్ని దానములు శాసనములలో పేర్కొనబడినవి. చాళుక్య శైలిలో బొజ్జ ఎత్తుగా నుండి, సహజమైన ఏనుగు తలను కలిగి, మానవ రూపంలేని గణపతి విగ్రహం ఆలయ సముదాయంలో నుంది. శివాలయ శిఖర నిర్మాణంలో చాళుక్య శైలి ఉంది. శిఖరం చాపాకృతిని పోలి. కిందనుండి పైకి ఎక్కుపెట్టిన విల్లులా ఉంది. శిఖర సౌందర్యానికి పైన ఆమలకములు వృత్తకారంలో చుట్టూరా కలిగి, ఆంతకుపైన కలశం, తూర్పున శుక నాసం ఉన్నాయి. శుక నాసం చిలుక ముక్కు లాగ ముందుకు పొడుచుకు వచ్చిన గూడు, శిఖర నిర్మాణం ఉత్కళ శైలిలో, లింగరాజ స్వామి ఆలయం (భువనేశ్వర్) దేవాలయ శఖరాకృతిని పోలి ఉంది. ప్రవేశ మంటపం తర్వాత దూరంగా గర్భాలయంలో మొదట ముఖ మంటపం ఉంది. మధ్యన గల రంగ శిల ప్రాచీనంగా



నర్తకీమణుల వేదిక, నేడు అది వల్ల బండ.తర్వాత చీకటిగా.నుండే అంత రాళం, అపైన గర్భ గృహం. అందు శ్రీరామచంద్ర స్థాపిత సైకత (జముక) లింగం, ముఖ మంటపము, ప్రవేశ మంటపము, గర్భ గృహములు, ఆలయ ప్రాంగణంలో దాటితే శివుని దర్శనం. అలయ ప్రాంగణంలో మూడు ద్వారాలకు అభిముఖంగా నల్లరాతితో నిర్మించిన ఆభరణాలు అధికంగా గల, పీఠంపై ఉబ్బెత్తు హారాలు గలిగి, కాకతీయ ఆల యాలలోవలె శిలాకృతులు, జిలుగు నగిశీలు, మెడలో గంటలు, మువ్వల పట్టి, మెడ పట్టెడలు, గంగడోలు, వంపు తిరిగిన మెడ, వృషణాలతో నందులు ఉన్నాయి. పైకప్పుపై అపురూపాలైన ఏక ముఖ ద్వి దేహ నందులు నాలుగు మూలల ఉండేవి. సాలహార పునర్నిర్మాణ సమయంలో కూల్చి వేయడం జరిగింది. దేవాలయం కప్పుకన్నా ఎ త్తుగా, నిటారుగా 15అడుగుల ఎత్తు ఉన్న ధ్వజ స్థంభం (విజయ స్థంభం) ఉంది. శివాలయ ఈశాన్య భాగాన గణపతికి ప్రత్యేక గుడి ఉంది. ఇది కూర్చొని ఉన్న భారీ విగ్రహం. చాళుక్యుల కాలం నాటి విగ్రహానికి కుడి చేతులో గద ఉంది, నాగభంధం కలదు .ఎడమ చేతిలో గండ్రగొడ్డలి వంటి ఆయుధం, ఎడమ కింది చేతిలో మోదకాలు (ఉండ్రాళ్ళు) ఉన్నాయి. చెవులు చేటంత విశాలంగా ఉన్నాయి. రెండు వీర గల్లుల శిల్పాలున్నాయి. పదాతిదళపు వీరుడు శతృవులను చీల్చి చెండాడు తున్న దృశ్యం, ప్రాంగణం బయట నాగిని విగ్రహముంది. పైన నాగుల ఐదు పడగలతో కింద స్త్రీమూర్తి, చివర తోక, లేకుండా ఉంది. ఎనిమిది చేతుల మహిషాసుర మర్ధిని విగ్రహం ఉంది. అలాగే అపురూపాలైన బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ లేదా వరాహ పురాణంలో చెప్పబడిన యోగీశ్వరి ఆదిగా సప్తమాతృకల విగ్రహాలున్నాయి. ఒకే పీఠంపై చతురస్రాకార శిల్పమిది. ఇరు పార్శ్వా లలో గణపతి వీర భద్రుని విగ్రహాలు ఉన్నాయి. ప్రధాన దైవత లింగం కాక, ముఖ మంటపంలో వాయవ్యాన కాశీ విశ్వనాథుడు పేరుతో పూజలందుకునే 4 అడుగుల ఎత్తుగల లింగం ఉంది. దండకారణ్యంలో సంచరిస్తూ, ధర్మపురి గోదావరిలో స్నానమాచరించి, శివ పూజ చేసేందుకు, హనుమంతుని లింగం తెమ్మని కాశీకి పంపగా, ప్రతి ప్రతిష్టించే సమయానికి ఆంజనేయుడు రాని స్థితిలో, సైకత లింగ ప్రతిష్ట గావించారని, ఆలస్యంగా ఏతెంచిన హనుమ సేవలు వ్యర్థం కాకుండా, హనుమల్లింగాన్ని ప్రతిష్ఠచేసి, ఆ లింగాన్ని పూజించాకే, గర్భాలయంలోకి వెళ్ళేలా నియమం శ్రీరాముడు ఏర్పరచారని స్థల పురాణం స్పష్ట పరుస్తున్నది. ఆలయంలో 13వ శతాబ్దం కాలంనాటి చండిక విగ్రహం కలదు. ఈ విగ్రహంలో అమ్మవారు చక్రస్తని, త్రిశూల, ఖడ్గహస్త, మకుట ధారిణి, చతుర్భుజ, శూల ధారిణిగా ఉంది. కాశీ విశ్వనాథుని పక్కన ప్రాచీన పార్వతీదేవి శిల్పం, మహిషాసుర మర్ధిని, షణ్ముఖుడు (కుమార స్వామి), ఉమా మహేశ్వరులు విడివిడిగా నల్ల శిలపై మలచబడి ఉన్నాయి. ఆలయంలో విక్రమాదిత్యుని, గణపతి దేవుని, ప్రధాన ద్వార కడప ముందర, బంకుళ్ళలో, దక్షిణ ప్రవేశ ద్వార స్థంభం, నైరుతి దిశలో ప్రహరీగోడ బాహ్యాది ఆరు శాస నాలున్నాయి. చుట్టూ రథం తిరిగేంత ప్రాంగణం, 10 అడుగుల ప్రహరీ కలిగి ఉన్నదీ ఆలయం. చారిత్రిక నేపథ్యం ప్రకారం, క్రీ.శ.1309లో ఢిల్లీనేలిన అల్లాఉద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ నాయబ్ కాపూర్, ఇందూరు (నిజామాబాద్ ) మీదుగా ధర్మపురి మార్గంలో కాకతీయుల పైకి దండెత్తి వెళ్ళిన సమయంలో క్షేత్రంలోని రామేశ్వర, నృసింహాలయాలు ధ్వంసం చేయబడినవి. క్రీ.శ.1332–1367 మధ్యకాలంలో తెలంగాణా లోని వెలమ వీరుల సాయంతో, ముస్లింల నుండి దాస్య విముక్తి కలిగించిన ముసునూరి కాపయా మాత్యుని పాలనా కాలంలో, పరమహంస పరి వ్రాజకాచార్య నారాయణాశ్రమ స్వామి ఉభయ దేవాలయాలకు చేయూతనిచ్చి తిరిగి అర్చనాదు లకై కట్టుదిట్టం చేశారు. అబుల్ హసన్ తానాషా(1674–1687) మంత్రియగు మాదోభా నూజీ సూర్యప్రకాశ రావు మజుందార్ (మాదన్న మంత్రి) ఉభయ ఆలయాల అర్చనకు సహకరించారు. నాటినుండి స్థానిక దాతలైన విప్రవరుల, ఆర్యవైశ్యుల, భక్తుల సహకారంతో పూజా నైవేద్యాది విధివిధాన కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగిస్తూ, కొంతకాలం క్రితం దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకో బడింది. ఫలితంగా లక్ష్మీనరసింహ దేవస్థానంలో అంతర్భాగమైంది. వివిధ ధర్మకర్తల మండలుల కృషితో, దాతల చేయూ తతో నిధులను ప్రోగుచేసుకుని ముఖ్యమంత్రి సర్వశ్రేయో నిధి ద్వారా ప్రత్యేక నిధులు పొంది దేవాలయ పునరుద్ధరణ, సాలహార నిర్మాణం, అమ్మవారు, నంది, కలష, నవగ్రహ విగ్రహ ప్రతిష్టలు పూర్తి చేసుకుని , శృంగేరి శంకరాచార్య బహూకృత ఆదిశంకర, శారదామాత మూర్తులను ఆలయంలో ప్రతిష్టిం చడం జరిగింది. శివరాత్రి, శివ కళ్యాణం, రథోత్సవం, గణపతి నవగ్రహ పూజలు, శంకర జయంతి, శరన్నవరాత్రుల ఉత్సవాలను, నరసింహ స్వామివారల బ్రహ్మోత్సవ వేడుకలలో అంత ర్భాగంగా ఉత్సవాలను ఈ ఆలయంలో ఏడా సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు విశ్వనాథం, ప్రవీణ్ కుమార్, సిబ్బంది, ఏర్పాట్లు చేశారు.

## పాశ్చాత్య వైద్యంలో పట్టాపొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు ఆనందీ గోపాల్ జోషి

పాశ్చాత్య వైద్యంలో పట్టాపొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు ఆనందీ గోపాల్ జోషి లేదా ఆనందీబాయి జోషి. (కాదంబిని గంగూలీ కూడా అదే సంవత్సరం అనగా 1886 లో ఆనందీబాయి తర్వాత పట్టాపొందారు.) ఈ గుర్తింపు పొందిన మొదటి హిందూ మహిళ కూడా ఈమే. అమెరికాలో అడుగుపెట్టిన తొలి హిందూ మహిళ కూడా ఈమేనని భావించబడుతున్నది. ఈమె జన్మదినాన్ని పురస్కరించుకొని 2018 లో గూగుల్ తన డూడుల్ ని పెట్టింది .ఆనందీబాయి పూణే (మహారాష్ట్ర) లోని సనాతన సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఈమెకు తల్లితండ్రులు యమున అని పేరు పెట్టారు. 9 సంవత్సరాల వయసులో దాదాపు ఇరవై సంవత్సరాలు పెద్దయిన గోపాల్ రావు జోషిని వివాహం చేసుకుంది. వివాహం తరువాత, ఆమె భర్త ఆమెకు ఆనందీబాయి అని పేరు పెట్టాడు." సెరంపోర్ కాలేజ్" హాలులో ఆనందీబాయి ఉపన్యసించిన సమయంలో తాను వైద్యవిద్యను అభ్యసించడానికి అమెరికా ఎందుకు వెళ్ళాలనుకుంటుందో వెల్లడించింది. అనందీబాయి ఆమెభర్త అనుభవించిన హింస గురించి తన ఉపన్యాసంలో వివరించింది. భారతదేశంలో హిందూ మహిళావైద్యురాళ్ల అవసరం గురించి వివరించింది. అలాగే ఆమె భారతదేశంలో మహిళా వైద్య కళాశాల ప్రారంభించడం తన లక్ష్యమని వివరించింది. అయితే తాను క్రైస్తవమతాన్ని స్వీకరించనని మాత్రం వత్తిపలికింది. ఆమె ఉపన్యాసం



దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారతదేశం నలుమూలలల నుండి ఆర్థికసహాయం చేస్తామని సందేశాలు అందుకున్నది. ఆమె విద్యకు సహాయంగా అప్పటి భారత వైస్రాయి కూడా 200 రుపాయల ఆర్థికసాయం పంపాడు. భర్తకు అమెరికాలో ఉద్యోగం లభించని కారణంగా అనందీబాయి మాత్రం ఒంటరిగా ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్ళింది. విపరీతమైన వ్యతిరేకతల నడుమ ఆమె 1883 జూన్ మాసంలో వైద్యవిద్యాభ్యాసానికి అమెరికాలో కాలు పెట్టిందిఆమె తీవ్ర ఆరోగ్యసమస్యలతో మూడు సంవత్సరాల ఉన్నతవిద్యాభ్యాసం పూర్తిచేసి ఫైనల్ ఎగ్జాంస్ వ్రాసింది. 1886 మార్చి 11 న ఆమె వైద్య విద్యలో డాక్టరేట్ సాధించింది.భారతదేశానికి తిరుగుప్రయాణం చేసే సమయంలో ఆనందీబాయి ఆరోగ్యం మరింత దిగజారింది. నౌకాలో ప్రయాణం చేసే సమయంలో ఆమెకు చికిత్స చేయడానికి వైద్యులు నిరాకరించారు. వైద్యులు చికిత్సచేడానికి నిరాకరించడానికి కారణం ఆమె " బ్రౌన్ వుమన్ " (సాధారణంగా భారతీయులను బ్రౌన్ ప్రజలు అంటారు ) కావడమే. 1886 చివరిభాగంలో, ఆనందిబాయి భారతదేశానికి తిరిగివచ్చారు. దేశం ఆమెకు ఘనంగా స్వాగతం పలికింది. ఆమెను కొల్హాపూర్ సంస్థానానికి చెందిన వైద్యురాలిగా నియమించింది. అల్బర్ట్ ఎడ్వర్డ్ వైద్యశాలలోని మహిళా వార్డుకు అధికారిణిగా బాధ్యతలను అప్పగించిందికలకత్తా చేరిన తరువాత ఆనందీభాయి బలహీనత, నిరంతర తలనొప్పి, తరచూ జ్వరం, ఆయాసాలతో బాధపడింది. థియోడిసియా ఆమెకు అమెరికా నుండి ఔషధాలను పంపింది. తరువాత ఆమె ఆయుర్వేద చికిత్స కొరకు కజిన్ ఇంట్లో బసచేసింది. ఆయుర్వేద వైద్యనిపుణుడు ఆమె నౌకాయానం చేసి విదేశాలకు వెళ్ళి సంప్రదాయ సరిహద్దులు దాటినందుకు ఆమెకు చికిత్సచేయడానికి నిరాకరించాడు. భారతదేశానికి తిరిగివచ్చిన ఒక్క సంవత్సరంలోపుగానే ఆమె ఫిబ్రవరి 26, 1887 తేదీన 22 సంవత్సరాల చిరు.ప్రాయంలో అకాలమరణం చెందారు.

# ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి



### - ఏ సి పీ మడత రమేష్

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గం ఏర్పాటు చేసుకోవాలని గోదావరిఖని ఏ సీ పీ మడత రమేష్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఏ సీ పీ మాట్లాడుతూ తల్లి తండ్రులు ఎంతో కష్ట నష్టాలకు ఓర్చి పిల్లలను ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరికను నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నేటి కాలంలో సెల్ ఫోన్లు మంచికి బదులు చేడుకే ఎక్కువ ఉపయోగిస్తున్నారాన్నారు. తప్పుఒప్పులు తెలుసుకొని మంచి వ్యక్తులుగా సమాజం గర్వించే విధంగా ఎదగలన్నారు. కళాశాలలో అధ్యాపకులు చెప్పిన ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. తప్పులు చేస్తేనే తమ దగ్గరకు వస్తారని, ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటేనే పోలీస్ స్టేషన్ గడప తొక్కే అవసరం ఉండదన్నారు. నేటి విద్యార్థి దశలో చేసే కొన్ని అనవసర పనులు తాత్కాలికంగా ఆనందం ఇచ్చినా భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, మాజీ ప్రిన్సిపాల్ అంబరీష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మంథనిలో బంగారం షాప్ యజమానుల పరార్




### - లబోదిబో మంటున్న బాధిత కుటుంబాలు
### - గోదావరిఖని - మంథని లో కొనసాగుతున్న మోసాల పరంపర

**అగ్నిధార న్యూస్ మంథని :** మొన్న గోదావరిఖనిలో ప్రముఖ బంగారం షాపు యాజమని రూ.10 కోట్లతో ఉడాయించాగా, మంగళవారం మంథనిలో ప్రముఖ బంగారం షాప్ యజమానులు పరారయ్యారు. ఈ వార్త మంథని పట్టణంలో సంచలనం రేపుతుంది. ఇతర రాష్ట్రానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు మంథనిలో గత 30 సంవత్సరాల క్రితం ఇక్కడ స్థిరపడ్డారు. తండ్రితో పాటు కుమారులు రెండు బంగారం షాపులు ఏర్పాటు చేసి ప్రజలను నమ్మించి, కోట్లు అప్పులు చేసి ఉడాయించినట్లు తెలుస్తుంది. మంథని పట్టణానికి చెందిన ప్రముఖ నాయకుడు తన కూతురు పెళ్లి కోసం ఏడు తులాల బంగారం ఇచ్చినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు అందరూ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో వారు పరాలైనట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. నాలుగు రోజులకు సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ రావడంతో షాపు తెరవకపోవడంతో ఎవరికీ కనిపించకుండా పోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఈ విషయం మంథని పట్టణమంతా వ్యాపించడంతో అతనికి ఎవరెవరు అప్పు ఇచ్చారు ఎవరు బంగారం ఇచ్చారు అనే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంటుంది. ఈ విషయంపై మంథని ఎస్సై దేగ రమేష్ ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం




**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని మంగళవారం యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల వంటలు తీసుకొచ్చి స్టాల్స్ ఏర్పాటు చేశారు. వివిధ సంస్కృతులకు సంబంధించిన రుచులు తెలుసుకోవడంతో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో సుంకిరెడ్డి పర్యటన



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మహాశివరాత్రి సందర్భంగా వివిధ ఆలయాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఆమనగల్ మండలం అయ్యసాగర్ దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం 10:30 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొననున్నారు. కడ్తాల్ మండలంమద్రిపల్లి గ్రామంలో 11:30 నిమిషాలకు శ్రీ సత్యాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధ్వజస్థంభప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్నారు. తలకొండపల్లి మండలం మల్లప్పగుట్ట శ్రీ భ్రమరాంబా మల్లి కార్జునస్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి మధ్యాహ్నం 12:30 నిమిషాలకు హాజరుకానున్నారు. వెల్దండ మండలంగుండాల గ్రామం రేపటి నుండి ప్రారంభం కానున్న శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు మధ్యాహ్నం 01:30 గం.లకు హాజరు కానున్నారు. కల్వకుర్తి పట్టణంలోని భీమలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో సాయంత్రం 04:00 పాల్గొననున్నారు. కావున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో అన్న అభిమానులు, శ్రేయోభిలాషులందరు పాల్గొనగలరని మనవి.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలంలోని పంజుగుల ప్రాథమికోన్నత పాఠశాలలో ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థులే ఉపాధ్యాయులుగా తయారై చక్కగా బోధన చేయడం జరిగింది. స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులని ఉపాధ్యాయులుగా ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాలకు చేరుకుంటారని, ఉపాధ్యాయ వృత్తిలోని కష్టసుఖాలను విద్యార్థులు తెలుసుకుంటారని ప్రతి సంవత్సరం కూడా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్ తెలిపారు. ఈరోజు పాఠశాల విద్యార్థులు చక్కగా వారి విధులను నిర్వహించడం సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఈఒక్కరోజుప్రధా నోపాధ్యాయులుగా మల్లికా, ఎంఈఓ సుజిత్ కుమార్, డీఈవోగా వర్ధన్, జిల్లా కలెక్టర్గా కిషోర్ తో పాటు 26 మంది పిల్లలు ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. వెంకటయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలెపు కొండల్ ,గ్రామ కార్యదర్శి గుత్తి కృష్ణ , తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం రామేశ్వరయ్య, ఆంజనేయులు , ఉమాదేవి, శివకుమార్, వైడూర్య , మురళి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత




### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** వెల్దండ మండలం తిమ్మినోని పల్లి గ్రామపంచాయతీలో మేకల శ్రీను వాళ్ల భార్య మేకల జ్యోతి మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ యువ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక టిఆర్ఎస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు గండికోట రాజు 20000 రూపాయలు ,మొత్తం 5000 రూపాయలు బాధిత కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గండికోట రాజు, తిరుపతిరెడ్డి, రామచందర్ గడ్డు శివ భాస్కర్ యాదగిరి గండికోట శివ ఈరమళ్ళ.యాదగిరి ఎండి రఫీ ఇందావలి గండికోట నరసింహ గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

# మృతుల కుటుంబాలకు ఉప్పల,చారి ట్రబుల్ ట్రస్టు ఆర్థిక సహాయం అందజేత



### ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల మండల కేంద్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు ఉప్పల వెంకటేష్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్లు ఉప్పల వెంకటేష్, గంప వెంకటేష్ ల ఆధ్వర్యంలో, చేయూత అందిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ .3000/- గంప చారిటబుల్ ట్రస్ట్ తరపున 2000/- చొప్పున సహాయం అందజేస్తున్నట్టు తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రంలో మృతి చెందిన చిన్న మైసమ్మ కుటుంబ సభ్యులకు రూ. 5000/- అదే విధంగా గోవిందాయిపల్లి గ్రామానికి చెందిన వల్లపుదాసు భారతమ్మ, కంబాలపల్లి మమత, బక్క యాదమ్మలకు ఒక్కొక్కరికి రూ .5000/- చొప్పున నలుగురు కుటుంబ సభ్యులకు రూపాయలు రూ, 20,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా ట్రస్ట్ ల చైర్మన్ లు ఉప్పల వెంకటేష్, గంప వెంకటేశ్ లు మాట్లాడుతూ సేవలను మరింత విస్తృతపరిచేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు పలు విధాలుగా సేవలు అందిస్తూ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ లు రామకృష్ణ, ఎల్లా గౌడ్, మాజీ వార్డు మెంబర్ రామచంద్రయ్య, నాయకులు మంగళపల్లి నరసింహ, వెంకటేష్, కడ్తాల్ యూత్ వింగ్ అధ్యక్షుడు కొప్పు కృష్ణ, పోతుగంటి మహేష్, ఎస్ సురేష్, అంజి, శ్రీకాంత్, వేణు, మంకీ శ్రీకాంత్, జంగయ్య, సోమయ్య, గౌని శ్రీనివాస్, బ్రహ్మాచారి, కే శ్రీను, రమేష్, మల్లయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దీవెనలు పట్టణ ప్రజల పై ఉండాలి



### మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం కి ఆలయంలో కమిటీ నిర్వాహకులు స్వాగతం పలకడం జరిగింది. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో, మునిసిపల్ మాజీ ఛైర్మన్ శ్రీశైలం, కల్వ రమేష్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లప్ప గుట్టకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రాక

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని రేపు అనగా 26/02/2025 బుధవారం రోజున 11:00 నిమిషాలకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ మల్లప్ప గుట్టకు విచ్చేయుచున్నారు అని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు. కావున మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచ్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు ,అభిమానులు, ప్రజలు, భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయవలసిందిగా మనవి.

# మహాశివరాత్రి పర్వదినాన నదిలో భక్తులకి కనీసం నీటి వసతి కల్పించండి.



### భక్తుల మనోభావాలను కాపాడండి.
### భజరంగ్ దళ్ జిల్లాకన్వీనర్ సంపత్ యాదవ్.

**అగ్నిదారన్యూస్ గోదావరిఖని :** గోదావరి పరివాహక ప్రాంతంలో పవిత్ర శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్నానమాచరించడం హిందూ సమాజానికి గొప్ప విశ్వాసం అని ఇలాంటి శివరాత్రి పర్వదిన సమయంలో గోదావరి నదిలో కనీసం నీటి వసతిని కల్పించకపోవడం ప్రభుత్వం మరియు అధికారుల అలసత్వమని హిందూభక్తులమనోభావాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని కానీ హిందువుల పండుగలకి ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతిస్తుందని అన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు గోదావరిఖని గోదావరి నదిలో స్నానమాచరించడం జరుగుతుందని కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా కిందికి నీటిని విడుదల చేయాలని పవిత్ర శివరాత్రి స్నానాలని భక్తులకి అందించాలని పారిశ్రామిక ప్రాంతంలోని మురుగునీరు పరిశ్రమల నుండి విడుదలవుతున్న నీటిలో ఈరోజున భక్తులు స్నానం చేయడం జరుగుతుందని ఇది సిగ్గుచేటని మండిపడ్డారు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి భక్తులకు శివరాత్రి పవిత్ర స్నానాన్ని అందించాలని లేనిచో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ భక్తులను మరియు హిందూ సమాజాన్ని సంఘటన చేసి ఆందోళన చేయడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అన్య మతస్తుల పండగలకి ముందుగానే ఏర్పాట్లు చేసి హంగు ఆర్భాటాలను చేస్తూ పనులు చేసే ప్రభుత్వం హిందూ పండగల పైన అలసత్వం వహిస్తుందని హిందు సమాజం దీనిని గమనిస్తున్నదని అన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణ మహిళలకు ఉద్యోగ మేళా

### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో మహిళలకు ఉద్యోగ జాబ్ మేళా నిర్వహించడంజరుగుతుంది. తేది :- 02.03.2025 ఆదివారం ఉదయం 10:00 గం.లకుస్థలం:- ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం,కాటన్ మిల్ ఎదురుగ హైదరాబాద్ రోడ్డు,తుక్కుగూడ లోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ లో నందు కేవలం మహిళలకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది అని తెలంగాణ టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులకు బస్సు సౌకర్యం తో పాటు ఉచిత భోజన వసతి ఇన్స్యూరెన్స్. పి ఎఫ్ విద్య అర్హతలు 10 వ తరగతి పాస్&ఫెయిల్,ఇంటర్,డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ పాస్&ఫెయిల్,వయసు 18 - 33, సంవత్సరాలు అని తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గం వివిధ గ్రామాల నుండి 100 మందికిపైగా మహిళలు ఉద్యోగంలో చేరి రోజువారి విధులకు హాజరవుతున్నారు. ఈ అవకాశాన్ని ఆమనగల్ పట్టణ మరియు పరిసర ప్రాంత మహిళలందరూ సద్వినియోగం చేసుకోగలరు. అని టాస్క్ సి ఓ ఓ ఐక్యత పౌండేషన్ చైర్మన్ తెలిపారు.

# భవిష్యత్తుమనదే కలసికట్టుగా ముందుకు సాగుదాం





### ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్
### కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించాలి
### రామగుండం మాజీ ఎమ్మెల్యే, కోరుకంటి చందర్

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** మంగళవారం గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీలో బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోరుకంటి చందర్ టిఆర్ఎస్ శ్రేణులు ఉద్దేశించి మాట్లాడారు.... అబద్దాల హామిలతో గద్దెనెక్కినా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. రాబోయే రోజులు మనవే నని. గులాబీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని చందర్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన టిఆర్ఎస్ లోనే కొనసాగుతున్న శ్రేణు ల నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లెలో గులాబీ శ్రేణులు కలియతిరగాలని, బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమమే లక్ష్యంగా తాము పని చేశామని అయితే పదవుల కోసం మాత్రం ఉద్యమంలో తిరగ లేదని చెప్పారు. పదవులే ప్రధానంగా, హెూదలే లక్ష్యంగా ఉద్యమ పార్టీలో తిరగడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజాక్షేత్రంలో టిఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణ పై నేతలు, శ్రేణులతో కోరు కంటి చందర్ సుదీర్ఘంగాచర్చించారు.

ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాజీ జడ్పిటీసీ అముల నారాయణ, మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణీ ,బాదె అంజలి, ముదాం శ్రీనివాస్

గోపు అయిలయ్య యాదవ్,మురళీధర్ రావు ,అచ్చ వేణు ,నూతి తిరుపతి ,రాకం వేణు జె .వి.రాజు, బోడ్డు రవీందర్,బోడ్డుపల్లి శ్రీనివాస్ కాల్వ శ్రీనివాస్ చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ కన్నూరి సతీష్ కుమార్ కొలిపాల మధుకర్ రెడ్డి బండారి ప్రవీన్ ఆర్శనపల్లి శ్రీనివాస్ తుంగపిండి సతీశ్ మెరుగు పోశం జక్కుల తిరుపతి మామిడాల ప్రభాకర్ కొల లత పిల్లి రమేష్, తోట వేణు మేడి సదానందం,బోబ్బలి సతీష్కుదుదుల శ్రీనివాస్,మాదాసు రామమూర్తి నిట్టూరి రాజు మహేందర్, వెంకటేష్, రామకృష్ణ,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, సత్యం, శ్రీనివాస్ వీరాలాల్,శ్రీనివాస్, ప్రశాంత్, తిమ్మెతి,సంధ్యా రెడ్డి, కిరణ్, రామారాజు, స్వప్నతదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా తలసాని కృష్ణారెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని శ్రీశ్రీ త్రికూట వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మరియు కమిటీ సభ్యుల ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తలసాని కృష్ణారెడ్డిని నూతన కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటాం



### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం ఖానాపూర్ కి చెందిన పాపమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మృతురాలి నివాసానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచులు యాదయ్య గౌడ్, నర్సింహ గౌడ్, మల్లయ్య, ఈదమయ్య తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఫిబ్రవరి 25. :** మందమర్రి పట్టణంలోని 18వ వార్డులో.. చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం, వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం,వంశీకృష్ణ, ఆదేశాల మేరకు,ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి వుట్కూరి, గెలిపే లక్ష్యంగా..18వ వార్డ్ లో ఎమ్మెల్సీ ఎలక్షన్ లో, ఓటు వేసేందుకు అప్లై చేసుకున్న పట్టభద్రుల ఓటర్లకు, కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటు ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, సీరియల్ నెంబర్ 2 పై వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో...కాంగ్రెస్ పార్టీ 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ బూత్ ఇంచార్జ్ యువ నాయకులు ఎండీ. జావిద్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వేముల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ ఇషాక్,కాంగ్రెస్ యువ నాయకులు,

రాజు, అజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి బ్యాచ్ స్నేహితునికుటుంబానికి ఆర్థిక సహాయం



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** మండలం గాదిర్యాల్ గ్రామానికి చెందిన జూలపల్లి హనుమంతు ఇటీవలే కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. అతనికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు అతడి కుటుంబ పరిస్థితి తెలుసుకుని పుట్టపహాడ్ పాఠశాల 2002 పదవ తరగతి బ్యాచ్ చదివిన స్నేహితులు మంగళవారం గాధిర్యాల్ లో హనుమంతు కుటుంబ సభ్యులను పరామర్శించి సుమారు 60 మంది పోగు చేసి రూ. 32 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడవద్దు మేమున్నామంటూ కుటుంబానికి భరోసానిచ్చారు. గీత, జయ, విజయలక్ష్మి,షమీం బేగం, వెంకటేష్, అజ్మత్ అంజిలయ్య, కేశవులు, శ్రీను, రాఘు, పాండు నాయక్ తదితరులున్నారు.

## తలకొండ పల్లి మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

### తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** తలకొండపల్లి మండల ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూ రి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, జాగరణ, పూజలు, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలోనూ ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు. లయకారుడిగా, అర్ధనారీశ్వరుడిగా హిందువులు కొలిచే ఆ మహాదేవుడి దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## హైదరాబాదుకు బస్సు సౌకర్యం కల్పించాలి

### మంచిర్యాలఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతి.

**అగ్ని ధార న్యూస్, మందమర్రి ఫిబ్రవరి 25. :** మందమర్రి మార్కెట్ ఏరియాలోని గల బస్టాండులోనికి మంచిర్యాల నుండి, బెల్లంపల్లి ఏరియా వైపు వెళ్లే బస్సులు మరియు హైదరాబాదుకు వెళ్లే బస్సులను పునరుద్ధరించాలని, మంగళవారం రోజున, మంచిర్యాల జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ కి, జనసేన పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నాయకుడు, మాయ రమేష్, వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మందమర్రి మార్కెట్ ఏరియాలో గల బస్టాండ్ లోనికి హైదరాబాద్ వెళ్లడానికి మంచిర్యాల డిపోకు సంబంధించిన రెండు సూపర్ లగ్జరీ బస్సులను నడిపేవారు. అందులో నుండి, 8033 నెంబరు గల బస్సును పూర్తిగా రద్దు చేయడం జరిగింది. బెల్లంపల్లి నుండి వచ్చే 8023 నెంబరు గల బస్సు మందమర్రి మార్కెట్ బస్టాండ్ లోకి వచ్చి వెళ్ళేది. ఇప్పుడు 8023 నెంబరు గల బస్సులు రావడం లేదు. దానితో హైదరాబాద్ కు వెళ్లడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి రాత్రి సమయంలో.. సరైన రవాణా సౌకర్యం లేక మందమర్రి బస్టాండ్ కు వెళ్లి, బస్సు ఉన్న సమయానికంటే, మూడు నుంచి నాలుగు గంటలు, మందమర్రి యాపల్ బస్టాండ్ లో వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుంది. దానితో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున వెంటనే ఈ యొక్క సమస్యపై స్పందించి, వెంటనే మంచిర్యాల డిపో ఆర్టీసీ మేనేజర్ గ రద్దైన బస్సులు పునరుద్ధరించాలి. మార్కెట్ మంచిర్యాల నుండి బెల్లంపల్లి ఆసిఫాబాద్ , కాగజ్ నగర్, వైపు వెళ్లేటువంటి బస్సులను మందమర్రి మార్కెట్ లోపలికి వచ్చే విధంగా.. చూడాలని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆశాది సురేష్, శివ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న వనపర్తికి ముఖ్యమంత్రి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** మంగళవారం ముఖ్యమంత్రిని కలిసిన నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిలు.

వనపర్తి లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వచ్చే నెల మార్చ్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్మల రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి కి అందజేశారు

ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు పేర్కొన్నారు.

## పనిలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఫిబ్రవరి 25.**చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలోని 24వ వార్డు ఊరు మందమర్రిలో పర్యటించి, 50లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని సూచించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ... మిగిలిన సమస్యల పరిష్కారానికి వెంటనే అధికారులతో మాట్లాడి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో.. వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మార్చి2న చలో హైదరాబాద్

### ఇందిరాపార్క్ వద్ద ధర్నా
### సన్నాహక సమావేశం నిర్వహించిన వనపర్తి జిల్లా శాఖ



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఆధ్వర్యంలో సిపిఎస్ విధానం రద్దు చేయాలని,యుపిఎస్ పై యుద్ధభేరి ప్రకటిస్తూ హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మార్చ్ 2 వ తారీకు ఆదివారం చేపట్టబోయే ధర్నా కార్యక్రమం సన్నాహక సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మద్దిలేటి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని 15 మండల కేంద్రాల నుంచి వనపర్తి జిల్లా కేంద్రం నుండి అధిక సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ సమావేశంలో టీ ఎస్ సి పి ఎస్ ఇ యూ రాష్ట్ర కార్యదర్శి మోహన్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ రమేష్ బండి శీను ఈశ్వర్ మల్లికార్జున్ మహేశ్వర జారి నరేష్ కిరణ్ సురేష్ శివ నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం ఉన్న స్వయం ఉపాధిని ఎన్నుకోవడం ఉత్తమం



### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** నేటి యువత తమకు ఉన్ననైపుణ్యంఉన్న స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవడం ఉత్తమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం శివ స్వాములకు వీడ్కోలు పలికేందుకు చింతల హనుమాన్ ఆలయానికి వెళ్లిన నిరంజన్ రెడ్డి ఆలయ సమీపంలో ఉన్న ఒక టీ స్టాల్ లోకి వెళ్లి అక్కడ కార్యకర్తలతో కాసేపు ముచ్చటించి టి సేవించారు, ఈ సందర్భంగా ఆయన టీ యజమానితో మాట్లాడుతున్న సందర్భంలో యువత నైపుణ్యం ఉన్నటువంటి వృత్తిని వ్యాపారాలను ఎన్నుకొని వాటిలో రాణించాలని ఆ యజమానిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న పలువురిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆనందంగా కాసేపు కార్యకర్తలతో గడిపారు.

## శ్రీ వచ సేవ సంస్థ ఆధ్వర్యంలో..వాటర్ బాటిల్స్,భోజనం ప్లేట్స్ పంపిణీ...



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 25. :** మందమర్రి మండలం దుబ్బ పల్లి గ్రామంలోని, ప్రభుత్వ పాఠశాలలో శ్రీవచ సేవ సంస్థ ఆధ్వర్యంలో.. మణికంఠ మెటల్ మర్చంట్( మందమర్రి పాత బస్టాండ్)యజమాని అగుల్ల తిరుమలేష్ సహకారంతో, విద్యార్థులకు భోజనం ప్లేట్స్ మరియు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు చంద్రకాంత్ మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల కోసం తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. తమకు సహకారం అందించిన తిరుమలేష్ ను ఆయన అభినందించారు.

# కాంగ్రెస్ వర్గ పోరుతో కుంటుపడుతున్న వనపర్తి అభివృద్ధి

**బోగస్ శంకుస్థాపనలు చేయడం మాని.. ఆచరణలో చూపించండి**

**మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ**

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తిలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మధ్య విభేదాలుభగ్గుమన్నాయని బోగస్ శంకుస్థాపనలు చేయడం మాని ఆచరణలో చూపించాలని కాంగ్రెస్ వర్గ పోరుతో వనపర్తిలో అభివృద్ధి కుంటుపడిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ తీవ్రంగావిమర్శించారు మంగళవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో మాటున అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం..హామీల అమలు గాలికి వదిలేసిందని మండిపడ్డారు.ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు పూర్తి చేస్తామని చెప్పి కేవలం 20 వేలకు పరిమితమయ్యారని.. హామీల అమలు చేతకాక రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని విమర్శించారు.




**బిఆర్ఎస్ కు పట్టిన గతి కాంగ్రెస్ కు తప్పదు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని.. కేసిఆర్ పాలనలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కాకుండానే వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసి శంకుస్థాపనల పేరిట హడావిడి చేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు.మోటర్లు మునిగిపోయి కాలిపోయిన పట్టించుకోని కారణంగానే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టారని.. కాంగ్రెస్ కూడా సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆ నిర్లక్ష్య ఫలితమే ఎస్ఎల్బీసీ టన్నెల్ లో పనిచేసే కార్మికులు మూడు రోజులుగా ఆచూకీ లేకపోయినా ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ధ్యాస తప్ప ప్రజల ప్రాణాల పైన లేదని విమర్శించారు.కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో జమ్మూకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం తదితర రాష్ట్రాలలో అత్యాధునిక సాంకేతికతతో టన్నెల్ నిర్మాణాలు పూర్తయి వినియోగంలోకి వచ్చాయని.. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే నేటి ప్రమాదానికి కారణమని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం,జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు,ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్,పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి వేగంగాలక్ష్యాలను సాధించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల వసూళ్లపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని, వేగంగా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో జంగిడిపురం ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, మున్సిపాలిటీ సిబ్బంది టాక్స్ వసూలు చేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బ్లాక్ ల వారీగా పన్నువసుల కోసం నియమించిన సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ ఇచ్చి వేగంగా పన్నులు వసూలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. బిల్ కలెక్టర్లు, సిబ్బంది ఉదయం 7 గంటలకు పురపాలక కార్యాలయంలో హాజరు వేసి క్షేత్రస్థాయిలో విధులకు హాజరై పన్నుల వసూలు మొదలు పెట్టాలన్నారు.




క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. పేమెంట్స్ ఏ విధంగా తీసుకోవాలని విషయంపై వారికి అవగాహన కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్ ద్వారా, డోర్ టు డోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ మెసేజ్ ల ద్వారా కూడా బకాయిదారులకు పన్ను చెల్లింపు పై సందేశాలను పంపించాలని సూచించారు. అదేవిధంగా, అన్ని బ్లాక్లలో పన్నువసుళ్ళకై ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిని పనితీరును సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఇక పురపాలక పరిధిలో నల్లచెరువు ట్యాంక్ బండ్ సుందరీకరణ, అభివృద్ధి పనుల కోసం వేగంగా టెండర్లను పిలిచి గ్రౌండింగ్ స్టార్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకి ఆదేశించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఇతర పురపాలక సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** శివరాత్రి సందర్భంగా శివస్వాములు శ్రీశైలమల్లికార్జున స్వామి దర్శనం కోసం ఇరుముడులతో బయలుదేరుతున్న సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వీడ్కోలు పలికారు.

గురుస్వామి ధర్మయ్య యాదవ్,అంజిగురుస్వామి,తోట.శ్రీను,బెంగాలీ.రఘు స్వాములు, సాదరంగా ఆహ్వానించి నిరంజన్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగానిరంజన్ రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దీక్ష చేసిన స్వాములు సురక్షితంగా స్వామి దర్శనం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్.తిరుమల్,నాగన్న యాదవ్,బండారు.కృష్ణ, దేవర్ల.నరసింహ,ప్రభాకర్ ,ఇమ్రాన్,చిట్యాల.రాము,ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అగ్నిధార న్యూస్ పెద్దమందడి వనపర్తి జిల్లా :** పెద్దమందడి మండలం మద్దిగట్ల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమ బాధితులను చక్కగా నిర్వర్తించారని ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిగా వాణిశ్రీ, ప్రధానోపాధ్యాయులు గా అనిత అదేవిధంగా 13 మంది చిన్నారులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజు ఉపాధ్యాయులు రమేష్, విష్ణు, మోజెర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుగంధర్,ఉపాధ్యాయులు వెంకటయ్య,పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులనుఅభినందించి,బహుమతులు అందజేశారు.

# పైపు లైన్ ల మరమ్మతులు


**వేసవిలో నీటి కొరత లేకుండా పంపిణీ చేయడం బాధ్యత**

**మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** పది రోజులుగా ప్రయత్నం చేసిన 29 వ వార్డులో రామన్నాడు వాటర్ పైప్లైన్ లీకేజ్ జాడ దొరకడం లేదు, ఈ వేసవిలోనీటి కొరత లేకుండా పైప్లైన్లు మరమ్మతులు చేయడము నా బాధ్యత అని 29వ వార్డు మాజీ కౌన్సిలర్ భారతిప్రేమ్నాథ్ రెడ్డి మంగళవారంఅన్నారు. గత కొంతకాలంగా త్రాగునీరు కలుషితంగా పంపిణీ చేస్తున్నారని కాలనీవాసులు ఫిర్యాదులు చేసినందుకు సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి ఎక్కడ వాటర్ పైప్లైన్ లీకేజీ జరిగింది ఇక్కడ డ్రైనేజ్ వాటర్తో కలుస్తుందని తెలుసుకోవడానికి మున్సిపల్ వాటర్ సప్లై అధికారులతో కలిసి ప్రయత్నం చేస్తూఒకటి రెండు చోట్ల సరిచేసినప్పటికీ సమస్య సాలు కాకపోవడంతో మంగళవారం 29వ వార్డులోని ప్రధాన పైప్లైన్ కె ఎస్ ఎన్ చారీ ఇంటి ముందు ప్రధాన పైప్లైన్ కు వున్నా కనెక్షన్లను స్థానిక మాజీ కౌన్సిలర్ భారతిప్రేమాత్ రెడ్డి మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి, వారికిఅందుబాటులో ఉండి సమస్య సాలు అయ్యేవరకు ప్రతి కనెక్షన్ ను పరిశీలన చేయాలని ఈ సమస్య ఇదే విధంగా కొనసాగితే అవసరమైతే కొత్త పైప్లైన్ వేసి అయినా సరే ఈ వేసవికాలంలో నీటి కొరత లేకుండా మంచినీరు అందించే బాధ్యత తీసుకుంటానని వారుఅన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకుందాం.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ ఫిబ్రవరి 25. :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరుస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకుందామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు పిలుపునిచ్చారు. మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రముతో పాటు వివిధ గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టబద్రులను కోరారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ని పట్టా బద్రులను కలవడం జరుగుతోందని తెలిపారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ప్రతి ఒక్క పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ సాగర్, సామ్రాట్ రాజేష్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుకు ప్రయాణం ప్రయత్నం చేసింది చిన్నారెడ్డి



**నీళ్లు తాగి పార్టీకి పని చేశాం.ఖజానా ఆశించి కాదు**

**వలసవాదులతో పార్టీని నడిపితే భవిష్యత్తులో మనుగడ ఉండదు**

**ప్రజా ఆశీస్సులతో పదవులు వస్తాయి కానీ చిన్నా రెడ్డిని విమర్శిస్తే రావు**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు.రాజేంద్రప్రసాద్**

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** వలసవాదుల వల్ల టిక్కెట్ కోల్పోయిన కాంగ్రెస్ సుదీర్ఘ ప్రయాణంలో గెలుపుకు ప్రయత్నించింది చిన్నారెడ్డే, అధికారంలోకి ఏ పార్టీ వచ్చిన నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాం కోసం నీళ్లు తాగి పార్టీకి పని చేశామని,వలసవాదులతో పార్టీని నడిపితే భవిష్యత్తులో మనుగడ ఉండదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.రాజేంద్రప్రసాద్ యాదవ్ అభిప్రాయ పడ్డారు.మంగళవారం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి నివాసగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ఏ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించిన పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చామని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో చిన్నారెడ్డి జోడోయాత్ర, వరంగల్ డిక్లరేషన్,గ్రామ కమిటీలు,మండల కమిటీలు వేస్తూ నియోజకవర్గంలో ఒక్కొక్క ఇల్లు నాలుగైదు సార్లు తిరిగి పార్టీ క్యాడర్ ను పెంచారని,ఆ గ్రాఫ్ తోనే మెగా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. మీడియా సమావేశంలో గోపాల్ పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి చిన్నారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.2006లో జరిగిన గోపాల్ పేట ఎన్నికల్లో మండల కేంద్రంలో 16 ఎంపీటీసీ స్థానాల్లో 8 కాంగ్రెస్, 8 టిడిపి పార్టీ గెలిచాయని..ఆ సమయంలో చిన్నారెడ్డి ప్రత్యేక చొరవతోనే గోపాల్పేట్ ఎంపీపీగా ప్రభావతి అయ్యారని గుర్తు చేశారు.సత్య శిలారెడ్డి సర్పంచ్ గా పోటీ చేసే సమయంలో ఆయనకు పోటీగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారని,ఆ సమయంలో ఎలాగైనా సర్పంచ్ గా గెలవాలని సహకరించాలని సత్యశిలా రెడ్డి చిన్నారెడ్డి కొరగా,సుధాకర్ రెడ్డిని విత్ డ్రా చేయించడంతో సత్యశీలా రెడ్డి సర్పంచిగా గెలిచారని గుర్తు చేశారు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వెళ్లేవారికి చిన్నారెడ్డి గురించి విమర్శించే స్థాయి కాదని హెచ్చరించారు.వనపర్తి లో కొందరు నాయకులు ఎవరి మెప్పు కోసం విమర్శిస్తున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు.చిన్నారెడ్డి ఒకే పార్టీ నమ్ముకొని బతుకుతున్నారని..మీ తీరుగా ఖజానా ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లే రకం కాదని హెచ్చరించారు.నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడటం పద్ధతి కాదని.. స్థాయి దాటి మాట్లాడితే సహించమని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజి జడ్పీటిసి. రాజేశ్వర్ రెడ్డి, మాజి సర్పంచ్. శాంతన్న, మాజి మున్సిపల్ వైస్ ఛైర్మెన్.కృష్ణ,సేవదల్ మహిళా విభాగం నాయకురాలు చిట్టెమ్మ, లీలావతి, జయమ్మ, కదిరే రాములు, కోట్ల రవి, జనార్దన్, ఎండి. బాబా, సమద్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు.




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ ఫిబ్రవరి 25. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ మనుమడు షాజన్ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జబ్బార్ ఖాన్ కూతురు మెహవీన్- తఫజుల్ నవాజ్ కుమారుడు సాజన్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి కరీంనగర్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై కేక్ కట్ చేసి షాజన్ కు తినిపించి చిన్నారిని దీవించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఎంఏ జమీల్, సుహేల్, అజ్మల్, అఖిల్, షకీల్, వకీల్, అబ్దుల్ అజీజ్, సర్వర్ ఖాన్, షాబాజ్ ఖాన్, అనీష్, మూస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్,మెదక్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్, సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తలపై ఉందన్నారు. బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని సూచించారు. నిరుద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై మండలి సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారే ప్రశ్నించే గొంతుకగా మారుతారన్న విషయాన్ని విస్మరించవద్దని సూచించారు. బీసీ సంఘాల పేరుతో మద్దతు ప్రకటించడం ఓ డ్రామాగా మారిందన్నారు. అన్ని రాజకీయ పార్టీల్లో బీసీలు ఉన్నారన్నారు. ఎంత మంది బీసీలతో మాట్లాడి ఆ సంఘాలు మద్దతు తెలిపాయని ప్రశ్నించారు. ఓటు హక్కు స్వేచ్ఛతో కూడుకున్నాదని, విద్యావంతులు అభ్యర్థులను చూసి, వారి గురించి తెలుసుకుని ఎవరైతే తమ గొంతుకగా మారుతారని భావిస్తారో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. విద్యావంతుల పక్షాన బిజెపి బలపరచిన అభ్యర్థులు రాజీలేని పోరాటం చేసేందుకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారన్నారు. అలాంటి బీజేపీ అభ్యర్థులకు విద్యావంతులు అముల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జంగపెల్లి అజయ్, వడ్లకొండ తిరుపతి,బర్ల సదయ్య, పెద్దపల్లి శ్యామ్, కొమ్ము శ్రీనివాస్, ఆసం శ్రీనివాస్, మోర ప్రశాంత్, మండల సంతోష్ పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు...



**ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**

**ప్రిన్సిపల్ కృష్ణప్రియ**

**అగ్నిధారన్యూస్, సుల్తానాబాద్,ఫిబ్రవరి 25** క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న అన్యువల్ స్పోర్ట్స్ మీట్ మంగళవారం ముగిసాయి. విద్యార్థులకు కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్, అథ్లెటిక్స్ మొదలైన క్రీడాంశాల లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని, ఆటలు ఆడటం వల్ల మానసికంగా, ఉల్లాసంగా ఉంటారన్నారు. చదువుతోపాటు క్రీడలపై మక్కువ చూపాలన్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ,సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

**మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

**ఎస్పీ అఖిల్ మహాజన్**

**వేములవాడ :** దక్షిణకాశీ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు దర్శించుకుని, మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ అధికారులు పలు సూచనలు చేశారు.క్యూ లైన్లు, కోడె మొక్కు లైన్, ధర్మగుండం, ప్రధాన ద్వారం, ప్రసాదం తయారీ కేంద్రాన్ని, అంబేద్కర్ కూడలిని పరిశీలించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని వివరించారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్, ఈఈ రాజేష్, సీఐ వీరప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఆదివారం వనపర్తికీ

## రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వనపర్తి : వచ్చే నెల మార్చ్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి కి అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు

## మార్చ్ 2 న శాంతివనంలో ఆరోగ్య రన్

**ఉప్పల్ :** ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాచకొండ రన్నర్స్ ఆధ్వర్యంలో ఆరోగ్యం కోసం ఒక రన్ ను నిర్వహిస్తాము అందులో భాగంగానే నారపల్లిలోని శాంతివనం పార్కులో మార్చి 2న ఆరోగ్య రన్ ను నిర్వహిస్తున్నట్లు రాచకొండ రన్నర్స్ అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు.మంగళవారం చెంగిచెర్ల నందనవనం పార్కులో రన్ కు సంబంధించిన జెర్సీ టీ షర్ట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాచకొండ రన్నర్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రన్ ను నిర్వహించడానికి ముఖ్య కారణం ఈస్ట్ హైదరాబాదులో ఎన్నో పార్కులు ఉన్నప్పటికీ వాటిని ఏ ఒక్కరూ ఉపయోగించుకొని వాకింగ్,రన్నింగ్ చేయకుండా ఇంటికే పరిమితం అవుతున్నారు.వెస్ట్ సైడ్ ఎలాంటి పార్కులు లేకపోయినప్పటికీ ఆరోగ్యం కోసం రోడ్లపై వాకింగ్ రన్నింగ్ చేస్తూ ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు. మన బోడుప్పల్, పీర్జాదిగూడ లో ఉన్న పార్కులను ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకొని రోజులో ఒక గంట వ్యాయామం కొరకు కేటాయిస్తే ఏలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో ఈ రన్ లో పాల్గొనాలి. 500 రూపాయలతో ఈ రన్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి టీ షర్ట్,మెడల్, బ్రేక్ ఫాస్ట్, జ్యూట్ బ్యాగ్ తో ఉన్న కిట్ ను ఫిబ్రవరి 28 న,మార్చ్ 1 న పీర్జాదిగూడ లోని డెకథ్లాన్ వద్ద వీటిని అందిస్తామని తెలిపారు. మార్చ్ 2 న ఉదయం 5.30 కి ఆరోగ్య రన్ ప్రారంభమవుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ కుటుంబాలతో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచకొండ అన్నారు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు బైకాట్

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారనగర్ లో నూతనంగా నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా రేపు జరగబోయే పట్టభద్రులు,ఉపాధ్యాయల ఎమ్మెల్సీ ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు మరియు జెఏసి నాయకులు స్వచ్ఛదంగా బైకాట్ చేశారు. గత ఇరవై రోజుల నుండి డంపింగ్ యార్డు నిలిపివేయాలంటూ ప్రతిరోజూ జెఏసి ఆధ్వర్యంలో నిరసనలు ధర్నాలు చేస్తున్నాం. అయినా మా ఆవేదనను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదంటూ జెఏసి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బైకాట్ చేస్తే ప్రభుత్వానికి మా ఆవేదన తెలుస్తోందని బావించి ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్లు జెఏసి నాయకులు తెలిపారు.

## సాంబ శివుని సన్నిధిలో కుంకుమ పూజలు

**జగిత్యాల :** మహా శివరాత్రి జాతర ఉత్సవాలలో భాగంగా బుగ్గారం లోని సంతాన సాఫల్య శ్రీ సాంబ శివ నాగేశ్వర ఆలయంలో మంగళ వారం మాతలచే కుంకుమ పూజలు, జంటలచే గీతా హవణ యజ్ఞం లు నిర్వహించారు.ఆలయ కమిటి చైర్మన్ మసర్థి రాజిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ శ్రీహరి మౌన స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పలువురు వేద పండితులు మాతలచే కుంకుమ పూజలు చేయించారు. లోక కళ్యాణం కోసం మాతలు అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మి దేవిని అష్టోత్తర శతనామావళితో అర్చన చేశారు. సామూహికంగా మంగళ హారతులు ఇచ్చి అమ్మవారికి అర్పించారు.

# " పోచన్న" భూమన్నల ఆశయాలు కొనసాగించాలి

**:- , పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఆరుమూళ్ళ తిరుపతి**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** కత్తెరమల్ల పోచన్న, ఆరుముళ్ళ భూమన్నల ఆశయాలను కొనసాగించాలని "ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్)" రాష్ట్ర నాయకులు ఆరుమూళ్ళ తిరుపతి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పీ వై ఎల్ పెద్దపల్లిజిల్లా కమిటీ ఆధ్వర్యంలో కత్తరమల్ల పోచన్న, ఆరుమూళ్ళ భూమన్నల 33 "వర్ధంతి సభ" ను రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద గల స్తూపం దగ్గర నిర్వహించారు. ముందుగా అమరవీరులకు 2 నిమిషాలు మౌనం పాటించిన అనంతరం పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు "బొంతు ఆనంద్" ఎర్రజెండా ఎగురవేశారు, ఈసందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఆరుమూళ్ళ తిరుపతి మాట్లాడుతూ.. "పి వై ఎల్" ఉమ్మడి రామగుండం మండల అధ్యక్షులుగా ఉన్న "పోచన్న", యువతను కూడగట్టి తాగుడు, డ్రగ్స్, జూదం లాంటి చెడువ్యసనాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి యూత్ ను సన్మార్గంలో నడిపించాడని తెలిపారు. ఇది చూసి ఓర్వలేని కొంతమంది తాగుబోతు గుండాలు అతివాద విప్లవ ముసుగులో కిరాతకంగా చంపారనీ, ఆవేదన చందర్. నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడుతున్న భూమన్న ను బూటకం ఎన్కౌంటర్ లో రాజ్యం పొట్టన పెట్టుకుందని ఆరోపించారు. పోచన్న, భూమన్న లు ఏ ఆశయం కోసమైతే పోరాడి అమరులైనారో..అ ఆశయాలను కొనసాగించినపుడు మాత్రమే వారికి నిజమైన నివాళి ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, బుసిపాక దేవయ్య, బి బుచ్చయ్య, పి ఎన్ భూషణం, పి వై ఎల్ జిల్లా, మండల నాయకులు ఈదునూరి బాబు, సి హెచ్ రాజు, పి పవన్, టి సమ్మయ్య, టి సాగర్ తదితరులు పాల్గొన్నారు.




# మార్చి 20 లోపు రోడ్లు , డ్రైన్ పనులు పూర్తి చేయాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**టీబీ అనుమానితులలో ప్రతి ఒక్కరికి పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా పటిష్ట కార్యాచరణ**

**రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన రోడ్డు, డ్రైయిన్ అభివృద్ధి పనులు మార్చి 20 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.

టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద రామగురం నగరంలోని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాల్లో 29 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, 5 కోట్లతో సింగరేణి ఆఫీస్ నుంచి బస్ డిపో వరకు జరుగుతున్న డ్రైయిన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మార్చి 20 లోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అడ్డగుంటపల్లె లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు ఎప్పుడు జరుగుతాయో అంచనా వేస్తూ వివరాలు నమోదు చేయాలని, ప్రసవానికి సమీపంలో గల గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రతిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో టిబి అనుమానితులందరికీ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డి సర్వే పూర్తి చేసి అభా కార్డులను జనరేట్ చేయాలని అన్నారు.అనంతరం రామగుండం నగర పురపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టీబీ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఒకేసారి జనం అధికంగా గుమి కూడకుండా, ప్రణాళిక బద్ధంగా అనుమానితులందరికీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మణికేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 48 గంటల్లో ఏడుగురు రైతుల ఆత్మహత్యలు

**ఎన్నికల ప్రచారంలో రేవంత్ బిజీ- కేటీఆర్**

**ఎస్ ఎల్ బి సి టన్నెల్‌లో ప్రమాదం**

**36వ సారి ఢిల్లీకి రేవంత్-కేటీఆర్**

**బీఆర్ఎస్‌లో చేరిన స్టేషన్ ఘన్ పూర్ కాంగ్రెస్ నాయకులు**



కేవలం 48 గంటల్లోనే రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నా, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకొని ఉన్నా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోజుకు ఒక రైతు చొప్పున ఇప్పటివరకు 450 మంది రైతులు చనిపోయారని, అయినా రేవంత్ రెడ్డిలో కనీసం చలనం కూడా లేదని విమర్శించారు. ఒకప్పటి రోమ్ చక్రవర్తి నీరో లెక్కనే రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని, ఇప్పుడు 36వ సారి ఢిల్లీకి వెళ్లారని చెప్పారు. ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని, హోంశాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖలకు మంత్రులను కూడా నియమించుకోలేని అసమర్ధుడైన రేవంత్ రెడ్డి, తెలంగాణ నుంచి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తాడా అని ప్రశ్నించారు.

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డితో పాటు సుమారు 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వాళ్లను పార్టీలో సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, 15 నెలల స్వల్ప కాలంలోనే అధికార పార్టీని వదిలి ప్రతిపక్ష బీఆర్ఎస్‌లో చేరుతున్నారంటే కాంగ్రెస్ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని, ఇది రాష్ట్రంలో వీస్తున్న గాలికి సంకేతమన్నారు. ఒక్క స్టేషన్ ఘన్పూర్ మాత్రమే కాదు, సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా కాంగ్రెస్‌ను వదిలి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు గెలిచినా ఓడినా ఫరక్‌లేదని రేవంత్ చిద్విలాసంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్‌కు నిద్రలో కూడా కేసీఆర్ గుర్తొస్తున్నారని, నిజానికి మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తాను ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ కలలో కూడా ఊహించలేదని ఎద్దేవా చేశారు. రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించడం కేసీఆర్ పాలన దక్షత, రైతులపై ప్రేమకు నిదర్శనమన్నారు కేటీఆర్. శివుడు గంగమ్మ తల్లిని దివి నుంచి గుడికి తీసుకొస్తే, కేసీఆర్ గోదావరి నదిని 80 మీటర్ల నుంచి 618 మీటర్ల పైకి తీసుకొచ్చి కొండపోచమ్మ సాగర్‌ను నింపారని, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాళేశ్వరాన్ని నిర్మించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజ్‌లలో 340 పిల్లర్లు ఉండగా, ఒక పిల్లర్ పగిలితే కాంగ్రెస్ నాయకులు నానా యాగి చేశారని, కాంగ్రెస్ నాయకులు దున్నపోతు ఈనింది అంటే బీజేపీ వాళ్లు దుడ్డే కట్టేయమన్నట్టు కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసి తెలంగాణ ప్రజల మనసుల్లో విష బీజాలు నాటారని ఆరోపించారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయినా, ఎస్ ఎల్ బి సి టన్నెల్ కూలిపోతే, ఖమ్మం పెద్దవాగు బ్రిడ్జి కొట్టుకపోతే ఏ బీజేపీ నాయకుడూ మాట్లాడడం లేదని, ఇవాళ రేవంత్ ప్రభుత్వానికి రక్షణ కవచంలా ప్రధాని మోడీ పనిచేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం పిల్లర్ పగిలినప్పుడు హడావుడి చేసిన ఎన్‌డీఏ, ఈ ప్రమాదాల విషయంలో మౌనంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంపై వివరాలు ఇవ్వాలని ఆర్టీఐ కింద అడిగితే, దేశ భద్రతకు సంబంధించినదని రేవంత్ ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. తెలంగాణలో రాహుల్-రేవంత్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధానమంత్రి మోడీ ఆరోపించినా, ఇప్పటిదాకా బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రెండు కోట్ల లాభం మాత్రమే ఆర్జించిన రేవంత్ బామ్మర్దికి సంబంధించిన శోధా కంపెనీకి 1137 కోట్ల అమృత్ కాంట్రాక్టును రేవంత్ రెడ్డి అక్రమంగా కట్టబెట్టారని, దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ఆరు నెలలైనా చర్యలు లేవని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడీ దాడులు జరిగినా, ఇప్పటిదాకా ఏం జరిగిందో ఈడీ బయటపెట్టలేదన్నారు. తెల్లారితే కేసీఆర్‌ను విమర్శించే రేవంత్ రెడ్డి, బీజేపీని ఒక్క మాట కూడా అనడని, బీఆర్ఎస్, కేసీఆర్ ఉన్నంత వరకు కాంగ్రెస్, బీజేపీల పప్పులు ఉడకవని కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. లగచర్లలో తన అల్లుడి ఫ్యాక్టరీకి భూములు ఇవ్వనందుకే అక్కడి రైతులపై రేవంత్ అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, లగచర్ల లంబాడ సోదరుల కోసం ఢిల్లీ వరకు వెళ్లి కొట్లాడి బెయిల్ తెప్పించినట్లు కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామంటూ కొడంగల్ నియోజకవర్గంలోనే తిరుగుబాటు మొదలైందని, కడియం శ్రీహరికి దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని, అక్కడ బీఆర్ఎస్ బంపర్ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఇప్పుడిప్పుడే పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారని, బీఆర్ఎస్‌కు ఓటు వేయనందుకు బాధపడుతున్నారని, రేవంత్‌ను చూసిన తర్వాతే కేసీఆర్ విలువ అర్థమవుతుందని అన్నారు. రైతుల ఖాతాల్లో టకీ టకీమని పైసలు పడతలేవు కానీ, ఢిల్లీలో ఉండే రాహుల్ గాంధీకి మాత్రం రేవంత్ టకీ టకీమని పైసలు పంపుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేశారని, పది నెలల కేసీఆర్ పాలనలో సంవత్సరానికి 41 వేల కోట్ల అప్పు చేసి సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగాన్ని సంస్కరించామని, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం కట్టామని, మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చామని తెలిపారు. రైతుబంధు రూపంలో 73 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాల్లో వేశామని, 28 వేల కోట్లతో రెండుసార్లు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశామని, జిల్లాకొక మెడికల్ కాలేజీ, వరంగల్లో అతిపెద్ద హాస్పిటల్, ఘన్పూర్‌లో కాళోజీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్, అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్, 200 గురుకుల పాఠశాలలను 1000కి పెంచామని వివరించారు. సంవత్సరానికి 40 వేల కోట్ల అప్పుతో ఈ కార్యక్రమాలు చేశామని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 నెలల్లో 1,50,000 కోట్ల అప్పు చేసి ఒక్క ప్రాజెక్ట్ కూడా ప్రారంభించలేదని, కొత్తగా ఒక్క ఇటుకైనా పేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధుకు రామ్ రామ్ అవుతుందని కేసీఆర్ ముందే చెప్పారని, ఈ లక్షన్నర కోట్ల అప్పుతో ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్నారని విమర్శించారు. స్టేషన్ ఘన్పూర్‌లో రాజయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ అద్భుతంగా పనిచేస్తోందని, సంస్థాగతంగా పార్టీని నిర్మించుకుందామని, తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేకుండా కొట్లాడేది కేసీఆర్, గులాబీ సైన్యమేనని పిలుపునిచ్చారు. పార్టీ రజతోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకుందామని కేటీఆర్ ప్రకటించారు

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com